నవభూమి
హైదరాబాద్
06 అక్టోబర్,2024 ఆదివారం పేజీలు:14
www.epaper.navabhoomi.in

# బతుకమ్మ ఆడిన బిజెపి మహిళా మోర్చా

- పాల్గొన్న ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి











**హైదరాబాద్ అక్టోబర్ 5 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయం ముందు శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన బిజెపి ముఖ్య నాయకురాలు, కార్యకర్తలు బతుకమ్మను అందంగా పేర్చి ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపి డి కె అరుణ, మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి, ఉపాధ్యక్షురాలు బానోతు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఖానామెట్‌లో ప్రభుత్వ భూమి కబ్జా

- వంద కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమించిన బిల్డర్
- రాత్రి వేళల్లో దొంగచాటుగా భవనాల నిర్మాణం
- శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారుల అండదండలు
- హైడ్రా కమీషనర్ కు సిపిఎం నాయకుల ఫిర్యాదు



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 5:** హైటెక్ సిటీ సమీపంలోని ఖానామెట్ లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. దాదాపు వంద కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి భారీ భవనం నిర్మిస్తున్నారు. దొంగచాటుగా రాత్రి వేళల్లో నిర్మాణం సాగిస్తూ రోజంతా నిలిపివేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. శేరిలింగంపల్లి మండల అధికారులు కబ్జాదారుడికి పూర్తిస్థాయిలో అండదండలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. గిర్దావర్ శ్రీనుకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా ఎలాంటి పనులు జరగడం లేదని తప్పించుకోవడం గమనార్హం. అక్రమ నిర్మాణం కొనసాగుతున్న దాదాపు ఎకరం స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని కోరుతూ సిపిఎం శేరీలింగంపల్లి జోన్ కార్యదర్శి చల్లా శోభన్, కార్యవర్గ సభ్యులు కె.కృష్ణ, వి.మాణిక్యం, ఎన్.వరుణ్ శనివారం ఫిర్యాదు చేశారు.

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, ఖానామెట్ సర్వే నెంబర్ 41/14లో దాదాపు 250 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులోని కొంత భూమిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాలూచీపడి ప్రైవేట్ ఆసుపత్రులు, పలు రియల్ ఎస్టేట్ కంపెనీలకు ధారాదత్తం చేసింది. ఖాళీగా ఉన్న భూమిని కాపాడడంలో రెవెన్యూ అధికారులు అలసత్వం వహించడంతో కబ్జాదారులు ఆక్రమించుకుని భవనాలు నిర్మిస్తున్నారు. అక్రమంగా సెల్లార్లు కూడా తవ్వి దర్జాగా కట్టడాలు కొనసాగిస్తున్నారు. ఇదే సర్వే నెంబరు భూమిలో చిత్తూరు అమర్నాథ్ రెడ్డి అనే వ్యక్తి దాదాపు ఎకరం స్థలం కబ్జా చేసి నిర్మాణం చేపట్టాడని హైడ్రా కమీషనర్ కు సిపిఎం నాయకులు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు ఎన్ఓసి ఎలా ఇచ్చారు? జిహెచ్ఎంసి అధికారులు ఈ ప్రభుత్వ భూమిలో భవన నిర్మాణ అనుమతి ఎలా ఇచ్చారు? ఈ భూ బాగోతంపై విచారణ జరిపి కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.



# ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలి

- మాలమహానాడు, దళిత బహుజన శ్రామిక యూనియన్ డిమాండ్
- మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డికి

**హైదరాబాద్, అక్టోబర్ 5, నవభూమి ప్రతినిధి-** వినతి పత్రం ఇచ్చిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్, దళిత బహుజన శ్రామిక యూనియన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు చేవెళ్లలో జరిగిన బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, అప్పటి పిసిసి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి సంక్షేమం గురించి ఎన్నికల మానిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించారని. ఎన్నికల ప్రచారం లో ఓట్ల కోసం దళిత గిరిజనులకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం వచ్చి సంవత్సరము కావస్తుంటే ఇంతవరకు అమలు చేయడం లేదు. ఇచ్చిన హామీ ప్రకారం ఎస్ టి , ఎస్ సి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని శనివారం నాడు సూర్యాపేట లో మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్, దళిత బహుజన శ్రామిక యూనియన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డీ ని ఎమ్మెల్యే కార్యాలయం కలిసి వినతి పత్రం ఇచ్చినారు

**చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్**

**1. ఎస్సి, ఎష్టి రిజర్వేషన్స్ పెంపు**

జనాభా దామాషా ప్రకారం ఎస్సి రిజర్వేషన్లు 15% నుండి 18%, ఎస్టీ రిజర్వేషన్లు 6% నుండి 12% శాతం వరకు పెంచాలి.




**2. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్తం.**

ప్రతి నిరుపేద దళితునికి 15 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం.

**3. ప్రత్యేక రిజర్వేషన్లు**

ప్రభుత్వ ప్రోక్యూర్ మెంట్, అన్ని కాంట్రాక్టు లలో , ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం, మరియు ప్రైవేట్ విద్యాసంస్థలలో, ప్రైవేటు కంపెనీలలో రిజర్వేషన్లు కల్పన

**4. ఇందిరమ్మ పక్క ఇళ్ల పథకం**

ఇల్లు లేని ప్రతి ఎస్సీ ఎస్టీ ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు వర్తింపు.

**5. అసైన్డ్ భూముల పునరుద్ధరణ సమాన హక్కులు**

ఎస్సీ, ఎస్టీ వారికీ అసైన్డ్ భూములను తిరిగి అసైన్లకే హక్కులు పునరుద్ధరణ.

సామాన్యుడి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగిన కాకా 3

రాజేంద్ర ప్రసాద్ ఇంట్లో తీవ్ర విషాదం 14



## పెండింగ్ పనులు, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి: మేయర్ నీలా గోపాల్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ అక్టోబర్:(నవభూమి ప్రతినిధి)** కొలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిజాంపేట్ మునిసిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు,పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు,కావల్సిన మౌలిక సదుపాయాలు,అదే విధంగా వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు,వంటి ప్రధాన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని మేయర్ అధికారులకు సూచించారు

## ఎంపీ వద్దిరాజు ప్రకటన







**హైదరాబాద్, అక్టోబర్4, నవభూమి ప్రతినిధి-** ప్రముఖ రాజకీయ నాయకుడు నూకల నరేష్ రెడ్డి అకాల మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, ఆయన మృతితో ఆప్తుడుని,సన్నిహితుడుని కోల్పోయ్యానని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు, నరేష్ రెడ్డి ఉమ్మడి వరంగల్,ఖమ్మం జిల్లాల ప్రజలకు అమూల్యమైన సేవలందించారని,ఆయన అకాల మరణం ఆ జిల్లాల వారికి తీరని లోటని,పూడ్చలేనిదని ఎంపీ వద్దిరాజు తీవ్ర సంతాపం తెలిపారు, నరేష్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఎంపీ రవిచంద్ర ప్రగాఢ సానుభూతి తెలిపారు,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు

# సీఎం రేవంత్ దివ్యాంగులకు తక్షణమే 6 వేల ఫించన్ ఇవ్వాలి

- లేదంటే త్వరలో కార్యాచరణ ప్రకటిస్తాం
- జై స్వరాజ్ పార్టీ అధినేత కేఎస్ఆర్ గౌడ




**హైదరాబాద్, అక్టోబర్ 5, నవభూమి ప్రతినిధి-** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగులకు తక్షణమే 6 వేల రూపాయల ఫించన్ ఇవ్వాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగులకు నెలకు ఆరు వేల రూపాయల ఫించన్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి పది నెలలు దాటినా ఇంకా ఫించన్ పెంచకపోవడం సీఎం రేవంత్ అలసత్వానికి నిదర్శనం అని కేఎస్ఆర్ గౌడ అన్నారు. హైదరాబాద్ నగరంలోని మెట్టు గూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో ఈ రోజు దివ్యాంగుల సమస్యలపై పార్టీ నాయకులు చర్చించారు. ఈ సమావేశంలో దివ్యాంగుల సమస్యలపై పోరాడుతున్న పలువురు నాయకులు పాల్గొన్నారు. తెలంగాణలో సుమారు పన్నెండు లక్షల మంది వరకు దివ్యాంగులు ఉంటారని, సమాజంలో అత్యంత దారుణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న వర్గమేదైనా ఉన్నదంటే అది దివ్యాంగులేనని, వీరికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా మాట్లాడిన కేఎస్ఆర్ గౌడ అన్నారు. సీఎం రేవంత్ వెంటనే దివ్యాంగులకు నెలకు ఆరు వేల రూపాయల వంతున ఫించన్లు ఇవ్వాలని, అదే విధంగా గడిచిన పది నెలలకు కూడా ఆరు వేల రూపాయల వంతున ఫించన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో త్వరలో తాము దివ్యాంగులతో కలిసి కార్యాచరణ చేపడుతామని కేఎస్ఆర్ గౌడ హెచ్చరించారు.

**జై స్వరాజ్ పార్టీ దివ్యాంగుల విభాగం ఆవిర్భావం**

జై స్వరాజ్ పార్టీ దివ్యాంగుల రాష్ట్ర కమిటీని వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నాయకులతో కాసాని శ్రీనివాసరావు గౌడ ఈ సందర్భంగా ప్రకటించారు. రాష్ట్ర కమిటీ కన్వీనర్ గా రమావత్ కృష్ణ నాయక్, కో కన్వీనర్లుగా వినయ్, రమావత్ శంకర్ నాయక్, రాచమల్ల మల్లేష్ లను ప్రకటించారు. అలాగే ఈ కమిటీకి అడ్వైజర్ గా భారత ప్రభుత్వ జాతీయ యువజన అవార్డు గ్రహీత, దివ్యాంగుల హక్కుల పోరాట నాయకుడు నందూరి రమేష్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం, రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో జి.వెంకటస్వామి (కాకా) 95వ జయంతి వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 5, నవభూమి ప్రతినిధి-** శనివారం రోజున రవీంద్ర భారతిలో జి వెంకటస్వామి (కాకా) 95వ జయంతి వేడుకలులో హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీ కృష్ణ, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ కోదండరాం,ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, వివేక్, ప్రేమ్ సాగర్ రావు, నాగరాజు, ఇతర నేతలు, అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్,రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ నేను ఎన్ ఎస్ యూ ఐ నాయకుడిగా ఉన్నప్పుడు వెంకట్ స్వామి పెద్దపల్లి పార్లమెంట్, కరీంనగర్ పార్లమెంటు నుండి చొక్కరావు,సత్యనారాయణ ముగ్గురితో రాజకీయంగా 1990 నుండి ప్రతి కార్యక్రమంలో రాజకీయంగా వారి వెంట ఉండేవాడిని కష్టపడితే నిబద్ధత ,నిజాయితీ పని చేయాలనే ఆ ముగ్గురి దగ్గర నేర్చుకున్న వెంకట్ స్వామి దినచర్య లో ఉదయం నుండి వ్యాయామం బ్రేక్ ఫాస్ట్ తరువాత మారేడుపల్లి లో 100 మంది వచ్చిన ప్రతి సమస్య పై స్పంధించేతువంటి గొప్ప మానవత్వం ఉన్న వ్యక్తి వెంకట్ స్వామి దగ్గర రాజకీయం నేర్చుకొని ఆయన అనుభవాలను ఎవరు వచ్చినా రాజకీయంగా శ్రమపడుతే అవకాశాలు వస్తాయని వెంకట్ స్వామి దగ్గర స్ఫూర్తి పొందిన నేను రాజకీయ కుటుంబం నుండి రాలేదు వెంకట్ స్వామి అంటే తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లోనే కాదు దేశంలోనే ఒక మెమోరేబుల్ వారి కుటుంబానికి దక్కింది వెంకట్ స్వామి దగ్గర ఆర్థిక వా లేదు కానీ ఆ కుటుంబంలో ఉన్న ముగ్గురితో నాలుగవ వ్యక్తిగా నాకు రాజకీయ వారసత్వం ఉంది ఆయనతో రాజకీయ అనుభూతి,వారసత్వం పొందిన కాకా వివేక్ ,వినోద్ ,వంశిలకు క్రమశిక్షణ నేర్పారు రాజకీయ నాయకుల కొడుకులు సక్సెస్ కాలేదు కానీ అందరూ భిన్నంగా కాకా ఎక్కడున్నా ఆత్మ సంతుషిస్తుంది ముగ్గురు వేదిక మీద ఉన్నారు ఒక్కొకరు ఒక్కహోదలో ఉన్నారు కాకా తో ప్రత్యక్షంగా ఉద్యమాలు చేశాం వారి స్ఫూర్తి వారి ఆశీస్సులు మా మీద ఉండాలి తెలంగాణ ఉద్యమంలో కాకా మార్గదర్శకులుగా ఉన్నారు వారికి ధన్యవాదాలు తెలంగాణ వచ్చిన తరువాతనే ఆయన అసువులు బాసారు తెలంగాణ ప్రజల తరుపున వారికి నివాళులు










## దివిష ఐస్ క్రీమ్ పార్లర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్






**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5(నవభూమి ప్రతినిధి)-** జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ గంగా ఎంక్లేవ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన దివిష ఐస్ క్రీమ్ పార్లర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వినూత్న రుచులను ప్రజలకు అందజేస్తూ "దివిష ఐస్ క్రీమ్ అనతికాలంలోనే అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనిల్, కాలే నాగేష్, కాలే గణేష్, నరేందర్ రెడ్డి, పులి మహేష్, విజయ్ హరీష్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మహిళా నాయకురాలు రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొలను హనుమంత్ రెడ్డి చొరవతో బిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా శిథోలావస్థకుచేరడంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 15 లక్షలు మంజూరు చేయించి ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎండి నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బోయిని వెంకటేష్, బలరాం, పత్తి శ్రీనివాస్, శ్రీనివాస రావు, షేక్ అహ్మద్, అజయ్, పాండు, మహేష్, కాలీమ్, రహీమ్, రహిమాన్, వహీద్, ఆజాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగిన కాకా

- కాకా పేద ప్రజల మనిషి..పేదోళ్ల ధైర్యం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 5, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన అతి కొద్దిమందిలో కాకా ఒకరు. గతంలో ఉన్నవారు కాకాను కాంగ్రెస్ పార్టీ కోణంలో చూశారో.. లేక ఆయన్ను ప్రజల నుంచి దూరం చేయాలనుకున్నారో తెలియదు. కాకా జయంతిని ప్రభుత్వం అధికారికంగా చేయాలని నేను అధికారులను ఆదేశించా. ఆనాడు తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మరుగున పడకూడదని కాకా సోనియమ్మను ఒప్పించారు. ఇప్పుడు గొప్పలు చెప్పుకుంటున్న వాళ్లు ఆనాడు ఎన్నికల్లో గెలిచేందుకు కాకా సహకారం తీసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన జయంతిని అధికారికంగా జరపకుండా విస్మరించారు. కాకా పేదల మనిషి.. ఆయన పేదోళ్ల ధైర్యం. 80వేల మందికి పైగా నిరుపేదలకు ఇండ్లు ఇప్పించిన ఘనత కాకాది. ఆనాడు సింగరేణి సంస్థను కాపాడి కార్మికులకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి కాకా. జాతీయ స్థాయిలో నెహ్రూ ను చాచా అని పిలిస్తే.. రాష్ట్రంలో గడ్డం వెంకటస్వామిని కాకా అని ప్రజలు ఆప్యాయంగా పిలుచుకుంటారు. జాతీయ కాంగ్రెస్ కార్యాలయానికి తన ఇంటిని ఇచ్చేసిన కాంగ్రెస్ వాది కాకా.. కాకా ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనపై ఉంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో కాకా కుటుంబ సభ్యుల పాత్ర క్రియాశీలకంగా ఉండాలన్నది పార్టీ ఆలోచన. మూసీ పరివాహక ప్రాంతాలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా ప్రభుత్వం మిమ్మల్ని అనాథలను చేయదు.. మీకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానిది. మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్ లో ఉన్నవారిని ప్రభుత్వం ఆదుకుంటుంది. రెచ్చగొట్టే వారి మాటలు నమ్మొద్దు... ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతుంది. ఫామ్ హౌస్ లను కాపాడుకునేందుకు పేదల ముసుగు అడ్డుపెట్టుకునే వారి మాటలు వినొద్దు. ఈ వేదికగా పేదలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. మీ మంచి కోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు ఆందోళనకు గురికావద్దు. మూసీ పరివాహక పేదలను ఆదుకునేందుకు రూ.10వేల కోట్లు ఖర్చు చేయడానికైనా సిద్ధంగా ఉంది. ఈటెల, కేటీఆర్, హరీష్ కు సూచన చేస్తున్నా. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను ఎలా ఆదుకుందామో సూచనలు ఇవ్వండి. మా ప్రభుత్వానికి ఎవరిపై కోపం లేదు. ప్రజలకు మేలు చేయడమే మా ప్రభుత్వ ఎజెండా. నరేంద్ర మోదీ సబర్మతీ నదిని అభివృద్ధి చేస్తే చప్పట్లు కొట్టి గొప్పలు చెబుతున్నారు. మరి సబర్మతిలా మూసీని అభివృద్ధి చేస్తే వచ్చిన ఇబ్బంది ఏమిటి? కాకా స్ఫూర్తితో పేదలకు మెరుగైన వసతులు కల్పిద్దాం.. కేసీఆర్, కేటీఆర్ కు నిజంగా పేదలపై ప్రేమ ఉంటే ఫామ్ హౌస్ లో కొంత భూమిని పేదలకు దానం చేయండి. మీరు ఫామ్ హౌజుల్లో జమీందారుల్లా బతుకుతారు... పేదలు మాత్రం మూసీ ముంపులో బతకాలా? అవసరమైతే మలక్ పేట్ రేస్ కోర్టును, అంబర్ పేట్ పోలీస్ ఆకాడమీని హైదరాబాద్ బయటకు తరలించి పేదలకు ఇండ్లు కట్టిద్దాం. పేదోళ్లకు ఏం చేద్దామో ఆలోచన చేద్దాం ముందుకు రండి. మీ ఆస్తులు ఇవ్వకపోయినా పరవాలేదు.. మీ అనుభవంతో ఏం చేద్దామో చెప్పండి. అంతే కానీ.. ప్రభుత్వం ఏం చేసినా కాలకేయ ముఠాలా అడ్డుపడటం సరికాదు. ఐదేళ్లలో వాళ్లు చేసిన రుణమాఫీ కేవలం రూ.11వేల కోట్లు.. నెలరోజుల్లో మేం రూ.18వేల కోట్లు రైతు రుణమాఫీ చేసాం. దయచేసి రైతులెవరూ రోడ్డెక్కొద్దు.. సమస్య ఉంటే కలెక్టర్ ను కలవండి. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని కొందరు కలలు కంటున్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి రావడం కాదు.. వాళ్లు చర్లపల్లి జైలుకు వెళ్లడం ఖాయం.

## పారిశుద్ధ్యం కార్మికులకు కోత లేకుండా

# పూర్తి స్థాయిలో జీతాలు అందించాలి

- నిజాంపేట్‌లో పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు అందించాలి





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5:(నవభూమి ప్రతినిధి),** గాజులరామారం సర్కిల్ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సెప్టెంబర్ నెలలో ప్రస్తుత అక్టోబర్ నెలలో వచ్చిన జీతాలు పూర్తిగా రాలేవని అటెండెన్స్ సరి చేసి కార్మికుల జీతాలు ఇప్పించాలని , ప్రతి సంవత్సరం ఇచ్చే పి పి ఈ కిట్స్ ఇంతవరకు అందలేదని , వినాయక మండపాల వద్ద నిమజ్జన డ్యూటీ చేసిన వారిని గుర్తించి అదనపు వేతనం ఇప్పించాలని, కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్ హెల్త్ ఆఫీసర్లను ఏఐటియుసి మున్సిపల్ సంగం జిల్లా అధ్యక్షులు డి రాములు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ మండల ఏఐటీయూసీ అధ్యక్షులు వి హరినాధరావు ఈరోజు మెమొరండం సమర్పించడం జరిగింది లి నిజాంపేట్ లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పై ఏఐటీయూసీ ఎన్ఎమ్సి అధ్యక్షులు ఆశి యాదయ్య ఆధ్వర్యంలో మేనేజర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న కార్మికులకు అనేక సమస్యలు వున్నాయి. వారికీ ప్రతి నెల 7వ తేదీన లోపు పడవలసిన జీతాలు నెల చివరి వరకు కూడా పడటం లేదని గుర్తుచేశారు. కనుక ప్రతి నెల 7వ తేదీ లోపు జీతాలు వెయ్యాలని అన్నారు. అలాగే ప్రతి నెల ఇచ్చే చెప్పులు ఇవ్వడం లేదు అని, అలాగే నూనె, సబ్బులో నాణ్యత లేదు అని అన్నారు. ప్రతి సంవత్సరం వర్ష కాలం ఇచ్చే రెన్ కోట్లు ఈ సంవత్సరం వర్ష కాలం వెళ్ళిపోయినా ఇంత వరకు రెన్ కోట్లు ఇవ్వలేదు అని అన్నారు. కార్మికులు ప్రతి రోజు పని చేయడం వల్ల వారి చేతి వేలు ముద్రలు చెరిగి పోయి బయోమెట్రిక్ మెషిన్లో వేలి ముద్రలు పడటం లేదు. కనుక బయోమెట్రిక్ పద్ధతి కాకుండా పాత పద్ధతులో హాజరు వేయాలని డిమైండు చేశారు. కార్మికులకు ప్రతి వారం రోజులకు ఒక రోజు చొప్పున నెలకు నాలుగు రోజులు సెలవలు ఇవ్వాలని డిమైండు చేశారు. అలాగే గణపతి మరియు దుర్గమాత మండపల వద్ద పని చేసిన కార్మికులకు అదనపు జీతం చెలించాలని అన్నారు. అలాగే ఈ నెల జీతంలో బయోమెట్రిక్ మెషిన్ వల్ల జరిగిన అవకతవకలను సారి చేసి అందరికి జీతం చెల్లించాలని డిమైండు చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, నాయకులు నర్సమ్మ, భాగ్యమ్మ, అనసూయ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

# నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని రాజ రాజేశ్వరి వెల్ఫేర్ అసోసియేషన్ వారి నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి,మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,మాజీ డివిజన్ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు మరియు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,జంగా రెడ్డి,యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# టెస్ట్-ప్రిపరేషన్ సంస్థల్లో సుప్రసిద్ధమైన అలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ , దక్షిణ భారతదేశంలో తమ కార్యకలాపాల మరింత విస్తరణ

- **హైదరాబాద్‌కు తమ కార్యకలాపాలను విస్తరించిన టెస్ట్-ప్రిపరేషన్ సంస్థల్లో సుప్రసిద్ధమైన అలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ , దక్షిణ భారతదేశంలో తమ కార్యకలాపాలను మరింతగా పెంచనుంది. కీలక స్థానాల్లో 5 క్యాంపస్‌లను తెరిచింది**










**ఖైరతాబాద్ ,అక్టోబరు 5( నవభూమి ప్రతినిధి),-** హైదరాబాద్‌కు తమ కార్యకలాపాలను విస్తరించిన టెస్ట్-ప్రిపరేషన్ సంస్థల్లో సుప్రసిద్ధమైన అలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్దక్షిణ భారతదేశంలో తమ కార్యకలాపాలను మరింతగా పెంచనుంది కీలక స్థానాల్లో 5 క్యాంపస్‌లను తెరిచింది 2027 నాటికి 20,000 మంది విద్యార్థులకు చేరుకోగలదని అంచనా. కొత్త క్యాంపస్‌లను శ్రీ పి. గోపీచంద్ (భారత జాతీయ బ్యాడ్మింటన్ జట్టుకు చీఫ్ నేషనల్ కోచ్) ప్రారంభించారు హైదరాబాద్, 5 అక్టోబర్ 2024: భారతదేశంలోని ప్రముఖ టెస్ట్ ప్రిపరేషన్ కంపెనీలలో ఒకటైన అలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్, దక్షిణ భారతదేశంలో తమ కార్యకలాపాలను పటిష్టం చేసుకుంటూ హైదరాబాద్‌కు తమ కార్యకలాపాలను విస్తరించింది. దక్షిణ భారతదేశంలోని పలు నగరాల్లో విజయవంతంగా తమ కేంద్రాలు నిర్వహిస్తుండటంతో తమ తదుపరి గమ్యంగా హైదరాబాద్ ను అలెన్ ఎంచుకుంది. పోటీ పరీక్షల శిక్షణా మార్కెట్‌లో, ముఖ్యంగా నీట్ మరియు జెఈఈ ఆశావాహుల కోసం దాని వ్యూహాత్మక కార్యకలాపాలను విస్తృతం చేస్తుంది. తొలి దశలో భాగంగా హైదరాబాద్‌లోని కీలక ప్రాంతాల్లో ఐదు కొత్త క్యాంపస్‌లను అలెన్ ప్రారంభిస్తోంది. వచ్చే మూడేళ్లలో 20,000 మంది విద్యార్థులకు ఈ కేంద్రాలు సేవలు అందించనున్నాయని అంచనా. శ్రీ నితిన్ కుక్రేజా (సీఈఓ, అలెన్) మరియు అలెన్ హైదరాబాద్ టీమ్‌తో పాటు భారతదేశపు జాతీయ బ్యాడ్మింటన్ టీమ్ చీఫ్ నేషనల్ కోచ్ శ్రీ పి.గోపీచంద్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పి.గోపీచంద్ మాట్లాడుతూ, “దశాబ్దాలుగా విజయానికి మరియు క్రమశిక్షణకు పర్యాయపదంగా అలెన్ నిలిచింది. వారు హైదరాబాద్‌లోకి ప్రవేశిస్తున్నవేళ, వారు కేవలం కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాదు - విద్యారంగంలో శ్రేష్ఠత పరంగా నూతన బెంచ్‌మార్క్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వారు ఇక్కడకు రావటం ద్వారా, తెలంగాణ నుండి ఎక్కువ మంది అగ్రశ్రేణి ర్యాంకర్లను తీర్చి దిద్దడమే కాకుండా, సరైన మార్గదర్శకత్వం మరియు సంరక్షణతో సాధ్యమయ్యే సరిహద్దులను అధిగమించడానికి రాబోయే తరం విద్యార్థులను సైతం ప్రేరేపిస్తుందని నమ్ముతున్నాను” అని అన్నారు.

కోటా యొక్క ప్రఖ్యాత తరగతి గది వాతావరణంలో శిక్షణ అందించిన వారితో సహా భారతదేశం అంతటా ఉన్న స్టార్ ఫ్యాకల్టీ సభ్యులు, అనుభవజ్ఞులైన విద్యావేత్తల బృందం, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఉన్నత స్థాయి బోధన మరియు మార్గదర్శకత్వం కు భరోసా అందిస్తుంది. పాఠ్యాంశాలపై అమితంగా దృష్టి సారించే అలెన్, విద్యార్థుల శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యతనిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న తమ అన్ని క్యాంపస్‌ల మాదిరిగానే, హైదరాబాద్ క్యాంపస్‌లు కూడా విద్యార్థులందరికీ అధ్యాపకులు మరియు మానసిక సలహాదారులతో ముఖాముఖి సెషన్‌లను అందిస్తాయి. ఈ అమూల్యమైన మద్దతు విద్యార్థులు తమ అధ్యయనం మరియు ఆరోగ్యం పట్ల సమతుల్య విధానాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది. “భారతదేశం అంతటా విద్యార్థులను శక్తివంతం చేసే అలెన్ ప్రయాణంలో హైదరాబాద్తదుపరిఅధ్యాయానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. శ్రేష్ఠత పట్ల నిబద్ధత మరియు సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించడం ద్వారా మేము కేవలం విద్యాపరమైన ఫలితాలను మాత్రమే కాకుండా జీవితాలను మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ ఉత్సాహపూరితమైన నగరంలోకి మా ప్రవేశం సరైన మద్దతు అందిస్తే, ప్రతి విద్యార్థి అత్యున్నత స్థాయిలో రాణించగలడనే మా నమ్మకానికి నిదర్శనం” అని అలెన్ సీఈవో నితిన్ కుక్రేజా అన్నారు. భారతదేశ కోచింగ్ పరిశ్రమలో అలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ యొక్క 36-సంవత్సరాల వారసత్వం జాతీయ పరీక్షలలో స్థిరమైన విజయంతో గుర్తించబడింది. ఈ సంస్థ గత 15 సంవత్సరాలలో ఐఐటి - జెఈఈ మరియు నీట్ /ఏఐపిఎంటి లో 25 మంది ఆల్ ఇండియా ర్యాంక్-1 హోల్డర్లను తయారు చేసింది. 2024లో, ఐఐటి లలో ప్రవేశించిన ప్రతి ఐదుగురు విద్యార్థులలో ఒకరు అలెన్ తరగతి గదుల నుండి వచ్చారు, మా విద్యార్థి వేద్ లహోటి జెఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఆల్ ఇండియా ర్యాంక్-1 సాధించారు. నీట్ 2024లో,మావిద్యార్థులలో ఐదుగురు, మజిన్ మన్సూర్, ప్రచిత, దివ్యాంష్ జితేంద్ర, నేహా మానే మరియు తేజస్ సింగ్ ఆల్ ఇండియా ర్యాంక్-1 సాధించారు. ఈ సంవత్సరం, మా విద్యార్థులలో 45 మంది జెఈఈ అడ్వాన్స్‌డ్‌లో టాప్ 100లో ర్యాంక్ సాధించారు మరియు 39 మంది విద్యార్థులు నీట్ లో టాప్ 100లో ఉన్నారు. భారతదేశంలోని ఏ ఇన్‌స్టిట్యూట్‌లో లేని సంఖ్యలో అత్యధిక విద్యార్థులు మా సంస్థ నుంచి వచ్చారు. దక్షిణ భారతదేశంలోని అలెన్ క్యాంపస్‌లకు చెందిన నలుగురు విద్యార్థులు ప్రపంచ ప్రఖ్యాత మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి)లో చేరి ఆదర్శప్రాయమైన ఫలితాలను కనబరిచారు. ఈ సంవత్సరం, జెఈఈ అడ్వాన్స్‌డ్ 2024లో 635 మంది విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించడంతో పాటుగా మా విద్యార్థులలో ఐదుగురు టాప్ 100లో చేరారు. నీట్ 2024లో 17 మంది విద్యార్థులు 700 కంటే ఎక్కువ స్కోర్‌లు సాధించగా, ఈ పోటీ పరీక్షలో 599 మంది విద్యార్థులు 600 కంటే ఎక్కువ స్కోర్ చేయడంతో దక్షిణాదిలోని మా క్యాంపస్‌ల విద్యార్థులు వైద్య రంగంలో అద్భుతమైన విజయ గాథలను కూడా రాశారు. అలెన్ ఫలితాలన్నీ ప్రపంచ-ప్రసిద్ధ ఆడిటర్ ఎర్నెస్ట్ %డ% యంగ్ చేత ధృవీకరించబడ్డాయి, అలా ధృవీకరణ పొందిన మొదటి విద్యా సంస్థగా మేము గుర్తింపు

# రాహుల్ గాంధీ ఇంటి ముందు నువ్వు దీక్షకు వెళ్తే..

# అదే రోజు కేసీఆర్ ఇంటి ముందు దీక్ష చేస్తా

- **రైతు రుణమాఫీపై కేసీఆర్‌ని చర్చకు ఒప్పించు హరీష్**
- **గాంధీభవన్ మీడియా సమావేశంలో మాజీ ఎంఎల్ఏ తూర్పు జగ్గారెడ్డి**




**ఖైరతబాద్ అక్టోబరు 5 (నవభూమి ప్రతినిధి)-** రాహుల్ గాంధీ ఇంటి ముందు నువ్వు దీక్షకు వెళ్తేఅదే రోజు కేసీఆర్ ఇంటి ముందు దీక్ష చేస్తారైతు రుణమాఫీ పై కేసీఆర్ నీ చర్చకు ఒప్పించు హరీష్నేను సిఎం రేవంత్ రెడ్డి నీ ఒప్పిస్తానువ్వు..నీ మామ ది రాజకీయ మోసాల కుటుంబంపదేళ్లు మీరు రైతులను మోసం చేసినందుకు నేను దీక్ష చేస్తాకేసీఆర్ ది రైతు గుండె ఐతే..తొమ్మిదిన్నర ఏండ్లు ఆ గుండెను ఫ్రిజ్ లో పెట్టారా. హరీష్ రావు రైతు రుణమాఫీ మీద మాట్లాడారు మేము రుణమాఫీచేయలేదుఅన్నట్టుపదేపదేమాట్లాడుతున్నాడు సోనియా గాంధీ రాహూల్ గాంధీ చెప్పినట్టు..సిఎం రేవంత్ఆగస్టు లో 18వేలకోట్లుమంజూరుచేసింది..ఇంకో 12 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంది..చిన్న చిన్న సమస్యలతో ఆగింది18 వేల కోట్లు మాఫీ ఐనా.. పదే పదే హరీష్ మాట్లాడటం సమంజసం కాదుఆర్థిక శాఖను దివాలా తీయించి.. 7 లక్షల కోట్ల అప్పులు మిగిల్చింది నువ్వు ఇన్ని అప్పులు ఉండి కూడా 18 వేల కోట్లు రైతులకు ఇచ్చాం మేముమీరు 2014..2018 లక్ష రుణమాఫీ చేస్తానన్ను.నాలుగు కిస్తి లలో చేశారు.లక్ష రుణమాఫీకి ఐదేళ్లు..నాలుగు వాయిదాల పట్టిందికానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలకే మాఫీ చేసినం మిగిలినవి కూడా మీ ప్రభుత్వం తప్పిదాల వల్లనే ఆలస్యం సమస్య ప్రభుత్వం దగ్గర కాదుబ్యాంకుల దగ్గర ఉందిమేము పబ్లిసిటీ దగ్గర ఫెయిల్ అయ్యాం మీరు పబ్లిసిటీ దగ్గర పాస్ అయ్యారు అదే మీకు మాకు తేడారుణమాఫీపైచర్చకుసిద్ధమామీవైపుకేసీఆర్..హరీష్,కే టీఆర్ రావాలిమా వైపు నుండి సిఎం రేవంత్ రెడ్డి వస్తారుఇద్దరం రైతులతోనే చర్చ చేద్దాం రాకేసీఆర్ రాకుండా ఎల్లిగాడు. మల్లిగాదు రావద్దునేను సిఎం రేవంత్ నీ ఒప్పిస్త..నువ్వు మీ మామ నీ ఒప్పించి తీసుకు రామీ మామ నీ ఒప్పించే కేపాసిటి ఉందామీకు సిద్దిపేటలో చర్చకు పెట్టినా సిద్ధమే హరీష్ రాహుల్ గాంధీ ఇంటి ముందు ధర్నా చేస్తా అంటున్నాడు దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది కేసీఆర్ కుటుంబంఇన్ని మాటలు చెప్పి మోసం చేసిన కేసీఆర్ కుటుంబం కి రాహుల్ గాంధీ ఇంటి ముందు దీక్ష చేసే హక్కులేదుఒక్క హామీ అమలు చేయని నువ్వు రాహుల్ గాంధీ ఇంటి ముందు ధర్నా చేస్తా అంటే మేము ఊరుకుంటామానువ్వు..నీ మామ మోసాల కుటుంబం.. ప్రజలను మోసం చేసినందుకు.. కేసీఆర్ ఫాం హౌస్ దగ్గర దీక్ష చేస్తారేవంత్ మొనగాడు అని హరీష్ ఒప్పుకున్నాడుమోసగాళ్లకు మోసగాడు కేసీఆర్ మీ మోసాల ముందు మేము ఏం పనికి రాముమోసం చేయడం లో నెంబర్ 1 మీరేకేసీఆర్ ది రైతు గుండె అనడం అన్యాయం.. తొమ్మిదిన్నర యేండ్ల తర్వాత గుర్తుకు వచ్చింధా హరీష్కేసీఆర్ ది రైతు గుండె ఐతే..మల్లన్న సాగర్ రైతులను పోలీసులతో కొట్టించినప్పుడు ఏమయ్యాడుమీ మామ గుండె అప్పుడు.. ఫ్రిజ్ లో పెట్టిండా,విచిత్రమైన గుండెలు ఉన్నాయి మీకు హరీష్,ఖమ్మం లో రైతులకు బేడీలు వేసినప్పుడు ఏమైంది కేసీఆర్ గుండె రైతులకు వ్యతిరేకం వాళ్ళ ప్రభుత్వం కాబట్టి పడిపోయింది మా ప్రభుత్వం వచ్చిందిమా పాలనలో లోపాలు ఉంటే.. సరిదిద్దుకుంటాంమమ్మల్ని రాష్ట్రంలో తిరగనివ్వ కుండా ఆపే దమ్ము కేటీఆర్..హరీష్ కి లేదుపంట రుణాలపై హరీష్ కి జగ్గారెడ్డి సవాల్రుణమాఫీ పై.. కేసీఆర్ నీ చర్చకు రమ్మను దమ్ముంటే నువ్వు ఒప్పించునేను సిఎం రేవంత్ నీ ఒప్పిస్థామోసగాళ్లకు మోసగాళ్ళు నువ్వు..మీ మామరాహుల్ గాంధీ ఇంటి ముందు హరీష్ ధర్నా చేసిన రోజే..నేను కేసీఆర్ ఫాం హౌస్ ముందు దీక్ష చేస్తా పదేళ్లు ప్రజల్ని మోసం చేసిన మీకంటే మోసకారి ఎవరు కేసీఆర్ ది రైతు గుండె ఐతే మల్లన్న సాగర్ రైతులను పోలీసులతో కొత్తించినప్పుడు ఏమైందిఖమ్మం రైతుల కు బేడీలు వేసినప్పుడు ఏమైంది కేసీఆర్ గుండెఫ్రిజ్ లో పెట్టిండా అప్పుడూ మీ మామ గుండె నురైతులను మోసం చేసింది కేసీఆర్రైతుల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ సిఎం రేవంత్ రెడ్డిరాహుల్ గాంధీ ఇంటి ముందు నువ్వు దీక్షకు వెళ్తే..అదే రోజు కేసీఆర్ ఇంటి ముందు దీక్ష చేస్తా

# శారీరక దృఢత్వానికి ఫిట్నెస్ స్టూడియోలు ఎంతో అవసరం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 5 (నవభూమి ప్రతినిధి) :** సూరారం డివిజన్ సంజయ్ గాంధీనగర్ లో మహమ్మద్. జహంగీర్, మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ మోసిన్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హజిల్ ఫిట్నెస్ స్టూడియో" ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నేటి గజిబిజి జీవితంలో మానసిక ప్రశాంతత తో పాటు శారీరక దృఢత్వం ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ ప్రెసిడెంట్ పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు ఫెరోజ్, మసూద్, ఇబ్రహీం ఖాన్, అఖిల్, సాజిద్, ఇస్మాయిల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శంభీపూర్ కృష్ణను సన్మానించింది కౌన్సిల్స్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 5 (నవభూమి ప్రతినిధి) :** బీఆర్ ఎస్ నాయకులు, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభిపూర్ కృష్ణ జన్మదినోత్సం సందర్భంగా శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి , విరేష్ , రమేష్ రెడ్డి , ప్రభు లు పాల్గొన్నారు

# నూకల నరేష్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన కందాల ఉపేందర్ రెడ్డి

**తిరుమలాయపాలెం నవభూమి అక్టోబర్ 05-** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పురుసత్తాయిగూడెం గ్రామ నివాసి నూకల నరేష్ రెడ్డి అకాల మరణం పొందడంతో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి శనివారం పురుసత్తాయిగూడెం వెళ్లి నరేష్ రెడ్డి మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు

# హైదరాబాద్, 2024 - వక్ఫ్ (సవరణ) బిల్లు 2024 కోట్లాది పిటిషన్లు

- ఈ అఖండ ప్రజా మద్దతుకు ప్రతిస్పందనగా, సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)
- హైదరాబాద్‌లో కీలక సమావేశం ఏర్పాటు







**ఖైరతాబాద్, అక్టోబరు 5 (నవభూమి ప్రతినిధి)–** హైదరాబాద్, 2024 – వక్ఫ్ (సవరణ) బిల్లు 20245 కోట్లాది పిటీషన్లు దాఖలయ్యాయి. ఈ అఖండ ప్రజా మద్దతుకు ప్రతిస్పందనగా, సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) హైదరాబాద్ లో కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పారిశ్రామికవేత్త, సామాజిక సేవకుడు, విద్యావేత్త మల్కా కొమరయ్య ప్రతిపాదిత వక్ఫ్ బిల్లుపై తన సమగ్ర కార్యపత్రాన్ని ఇతర ప్రముఖ పార్లమెంట్ సభ్యులతో కలిసి జేపీసీ చైర్మన్ జగదాంబిక పాల్కి అందజేశారు. ఈ జేపీసీ సమావేశానికి హాజరైన వారిలో అపరాజిత సారంగి (రిటైర్డ్ ఐఏఎస్, ఎంపీ భువనేశ్వర్), తేజస్వి సూర్య(బీజేవైఎం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ బెంగళూరు సౌత్), డీకే.అరుణ (పీఏసీ సభ్యురాలు, ఎంపీ మహబూబ్ నగర్) ఉన్నారు. వక్ఫ్ (సవరణ) బిల్లు 2024 అనేది భారతదేశమంతటా వక్ఫ్ బోర్డు ఆస్తులతో సంబంధమున్న వేలాదిమంది వ్యక్తులపై ప్రభావం చూపుతున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి ఉద్దేశించిన ప్రయత్నమని, ఈ ప్రయత్నంలో భాగంగా కొమరయ్య అందించిన వర్కింగ్ పేపర్, వక్ఫ్ ఆస్తుల పాలనకు అర్థవంతమైన, శాశ్వతమైన సంస్కరణలను తీసుకురావడానికి ఉపయోగపడుతుందని పలువురు తెలిపారు

# హెచ్ఎంటి కాలనీవాసులు సమస్యలు పరిష్కరిస్తాం

- మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 5 :** మచ్చు బొల్లారం డివిజన్ పరిధిలోని 133 డివిజన్ హెచ్ఎంటి నగర్ కాలనీ లో 27 లక్షల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అధికారుల అండదండలతో మచ్చు బొల్లారం డివిజన్ ను అగ్ర గామిగా ముందంజలో ఉండటమే ధ్యేయమని కార్పొరేటర్ రాజ్ జితేంద్ర తెలిపారు . మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు అండదండలతోనే అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి కాలనీ మెంబర్లు పాల్గొన్నారు హెచ్ఎంటి నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో స్థానిక సమస్యలపై చర్చించిన మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హనుమంతరావు కార్పొరేటర్ నాథ్ ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలనీ సమస్యలపై తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కాలనీవాసులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మూసీ ప్రక్షాళన చేద్దాం.. రైతులను కాపాడుకుందాం

- భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం
- జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు హాజరు



**ఎల్బీనగర్–నవభూమి ప్రతినిధి:** నాగోలు శుభం గార్డెన్లో బోనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మూసి ప్రక్షాళన చేద్దాం రైతులను కాపాడుకుందాం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని శాసనసభ్యులు హాజరు కావడం జరిగినది మూసి ప్రక్షాళన గత ప్రభుత్వము చేస్తానని చెప్పి పట్టించుకోకపోవడం దురదృష్టకరం 30 సంవత్సరాల కానుండి మూసి కలుషిత వాతావరణం ప్రజలు జీవనోపాధి కొనసాగిస్తున్నారు ఫ్లోరైడ్ సమస్యతో జనం అల్లాడిపోతున్నారు పంటల నాణ్యత తగ్గుతావుంది హైదరాబాదు నుండి సూర్యాపేట వరకు ఈ నది ప్రవహిస్తుంది ఈ ప్రాంతమంతా మూసీ నది కి లోనవుతావుంది రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గోదావరి జలాలను రెండు టీఎంసీలను ఈ నదిలో ప్రవహించే విదంగా చర్యలు చేపడుతున్నారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు మల్లు రవి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి రోడ్డు భవనాల డెవలప్మెంట్ చైర్మన్మ మల్ రెడ్డి రాంరెడ్డి భువనగిరి డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మిర్యాలగూడ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య (ప్రభుత్వ విప్పు) టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మధుయాష్కి గౌడ్ మీడియా చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న బంట్రూ శోభారాణి రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులుతదితరులు పాల్గొన్నారు

## అన్నదానం కార్యక్రమంలో రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 5 :(నవభూమి ప్రతినిధి)** చింతల్ డివిజన్ న్యూ లాల్ బహదూర్ నగర్ హనుమాన్ మందిరంలో దేవీ నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి , బిజెపి నాయకులు జెకె శేఖర్ యాదవ్ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అసోసియేషన్ కమిటీ సభ్యులు బస్తీ వాసులు పాల్గొన్నారు


## నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం



**హైదరాబాద్ నవభూమి బ్యూరో:** గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన చిలుక మధుసూదన్ రెడ్డి ని, వైస్ చైర్మన్ భాస్కరాచారి ని, ఇతర డైరెక్టర్లు అందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు

## చెక్ బౌన్స్ కేసులో ఒకని అరెస్ట్

### జ్యుడీషియల్ కస్టడీకి తరలించిన పోలీసులు




**రాజేంద్రనగర్ అక్టోబర్ 05 (నవభూమి)** చెక్ బౌన్స్ కేసులో వ్యక్తిని అరెస్టు చేసి పోలీసులు జ్యుడీషియల్ కస్టడీకి తరలించిన సంఘటన వెలుగుచూసింది. హైదరాబాద్ లో నిచినో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరు జిల్లాకు చెందిన కర్లపాలెం గ్రామానికి చెందిన మెస్సర్స్ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ ప్రొప్రయిటర్ గొల్లపూడి పున్నారావు పై హైదరాబాద్ లోని ని కూకట్పల్లి కోర్టులో క్రిమినల్ దావా చెక్ బౌన్స్ కేసు వేయడం జరిగిందని తెలిపారు. నిందితుడు గొల్లపూడి పున్నారావు కోర్టుకు హాజరు కానందున నాన్ బైలబుల్ వారెంట్ జారీ చేశారని తెలిపారు. హైదరాబాద్ పోలీసులు సెప్టెంబర్ నెల 28వ తేదీన గుంటూరు వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకొని 29వ తేదీన హైదరాబాద్లోని కూకట్పల్లి కోర్టులో హాజరుపరచగా కోర్టు నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

# బిఆర్ఎస్ భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- హాజరైన ఎమ్మెల్సీ వాణిదేవి, మాజీ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి, గొంగిడి సునీత, కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావులు



**కూకట్ పల్లి, అక్టోబర్ 05, (నవభూమి ప్రతినిధి) :** బతుకమ్మ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ భవన్ లో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వాణిదేవి, మాజీ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి, గొంగిడి సునీత, వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, తోటి కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాట్లాడుతూ బతుకమ్మ ఇంత గొప్పగా ఆడుతున్నారంటే దానికి కారణం కల్వకుంట్ల కవిత అని అన్నారు. ఉద్యమం అప్పటి నుంచి కూడా ఈ బతుకమ్మని తెలంగాణలో కాకుండా ప్రపంచ స్థాయిలో తీసుకపోవడంలో కవిత కే సాధ్యమైందన్నారు.



కొన్ని పరిస్థితుల వలన ఆరోగ్యం సరిగా లేక వేడుక రాలేక పోయినందుకు మేమందరం కూడా ఎంతో బాధపడుతున్నామన్నారు. రాబోయే బతుకమ్మ వేడుకలలో ఆరోగ్యం సహకరించి పాల్గొంటారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాధవి రెడ్డి, స్వప్న, శైలజ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ నూతన మున్సిపల్

# భవనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు





**రంగారెడ్డి జిల్లా నవభూమి:** మున్సిపల్ పరిధిలోని సింప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన నూతన మున్సిపల్ భవనాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఐటీ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మున్సిపల్ చైర్పర్సన్ సుష్మారెడ్డి వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఘన స్వాగతం పలికారు, అంతర్జాతీయంగా పేరున్న శంషాబాద్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఐ. టి., పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. శనివారం శంషాబాద్ పట్టణంలో నూతనంగా దాదాపు 6 కోట్ల వ్యయంతో నిర్మించిన పురపాలక సంఘ కార్యాలయ భవనమును రాష్ట్ర ఐ.టి., పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజానీకానికి మెరుగైన జీవన శైలి అందిస్తామని, చదువుకున్న పిల్లలకు రాబోయే కాలంలో స్కిల్ యూనివర్సిటీ ద్వారా వారి నైపుణ్యాన్ని బట్టి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. మహిళలకు మెప్మాతోపాటు ఇతర గ్రూప్ లకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు ఏర్పాటు చేయుటకు వారికి స్థలం కూడా ప్రభుత్వమే కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న వారికి ప్రత్యామ్నాయంగా ఇండ్లు ఇప్పించడంతో పాటు వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, మూసీ ప్రక్షాళనకు అందరూ కృషి చేయాలని, ఈ మూసీ నదిలో స్వచ్ఛమైన నీరు ప్రవహించే విధంగా, మూసీ ఇరువైపులా సుందరికరణంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. 11 నెలల్లో మున్సిపల్ కార్యాలయ నూతన భవనం నిర్మించిన కార్యాలయ భవనమును తానే ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాజేందర్ నగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ బండి గోపాల్ యాదవ్, టీయూఎఫ్ఐసి ఛైర్మన్ చల్లా నర్సిమహా రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక, ఆర్డీఓ వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి తన్విరాజు కౌన్సిలర్లు, సంగీత సిద్దేశ్వర్, మేకల వెంకటేష్, సంజయ్ యాదవ్, బద్రు, సునీత దయానంద్, రేఖ గణేష్ గుప్తా, భారతమ్మ, అజయ్, జహంగీర్, కుమార్, చెన్న%శీ% అశోక్, మహమ్మద్ నసిరుద్దీన్ గుంటి ప్రవీణ్ కుమార్ లింగం యాదవ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీద కుటుంబానికి ధనసరి శ్రీను దంపతుల వితరణ

**బూర్గంపాడు అక్టోబర్ 5 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన మోతుకూరి ఆగయ్య, భార్య ముత్తమ్మ, కుమారుడు శోభన్ బాబు వీరిది కటిక పేదరికం. స్థానికుల అందరికీ విదితమే. ఆగయ్య పక్షవాతం వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు. ఈ కుటుంబానికి నిలువ నీడ లేక మొరంపల్లి బంజర పశువుల సంత ప్రాంగణంలో ఎనిమిది సంవత్సరాలుగా తలదాచుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కుమారుడు శోభన్ టీబీ వ్యాధితో మంచానికి పరిమితమయ్యాడు. భార్య ముత్తమ్మ బస్టాండ్ ఆవరణలో మొక్కజొన్న కంకులను కాలుస్తూ వచ్చిన రూపాయి, రూపాయిని కూడబెడుతూ వచ్చిన నగదును ఆ ఇద్దరి మందులకు ప్రతినెల ఖర్చు పెడుతూ వారికి ఎటువంటి ప్రాణహాని జరగకుండా కాపాడుతూ వస్తుంది. ఈ దీనగాథను తెలుసుకున్న ధనసరి శ్రీను దంపతులు శనివారం శ్రీను పుట్టినరోజు కావడంతో ఆగయ్య



నివాసం ఉంటున్న ప్రాంగణానికి చేరుకొని పుణ్య దంపతులు ఉదర మనసుతో ఆగయ్య కుటుంబానికి నిత్యవసర సరుకులు వితరణ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.

## పేదప్రజల ఆశాజ్యోతి గడ్డం వెంకటస్వామి





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5: (నవభూమి ప్రతినిధి)** పేదలపెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,కేంద్ర మాజీ మంత్రి వర్యులు దివంగత గడ్డంవెంకటస్వామి (కాకా) 95వ జయంతి సందర్భంగా గౌరవ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ,డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణంలో వారి సేవలను స్మరించుకుంటూ గడ్డం వెంకట స్వామి చిత్ర పటానికిపూలమాలలువేసి ,నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నిజాంపేట్ మునిసిపల్ ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో బీజేపీ పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేపట్టాలి: ఎంపి ఈటల రాజేందర్







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5: (నవభూమి ప్రతినిధి)** గాజులు రామాపురం మహారాజ్ గార్డెన్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సంబంధించి భారతీయ జనతా పార్టీ మెంబర్షిప్ కార్యక్రమం గురించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాట్లాడుతున్న మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కుత్బుల్లాపూర్ లో పెద్ద ఎత్తున్న బిజెపి సభ్యత్వ నమోదు ను చేపట్టాలనీ కోరారు.

## ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోండి

**చింతకాని, నవభూమి, అక్టోబర్ 5:** ఉద్యోగ అవకాశం కల్పించి తమన ఆదుకోవాలని 55 నుండి 61 సంవత్సరాల వయసు గల వీఆర్ఏలు శనివారం ఆర్డీవోకు వినపడటం అందజేశారు. గత ప్రభుత్వం వీఆర్ఏల సర్దుబాటులో భాగంగా ఇచ్చిన 81, 85, 98 జీవో కారణంగా 55 నుండి 61 సంవత్సరాల వయసు గల వీఆర్ఏలు రోడ్డును పడ్డారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం

■ **మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు రాజకీయాలు చేస్తూ మహేశ్వరం ప్రాంతాన్ని అభివృద్ధిని గాలికి వదిలేసారు- శ్రీరాములు అందెల**

**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :**మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో కార్పొరేషన్ సభ్యత్వం నమోదు కన్వీనర్ బడంగ్ పేట్ మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు రాజకీయాలు చేస్తూ మహేశ్వరం ప్రాంతాన్ని అభివృద్ధిని గాలికి వదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు భారతీయ జనతా పార్టీతోనే మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రజలు కూడా భారతీయ జనతా పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు ప్రతి బూత్ లో 100కు పైగా సభ్యులను బిజెపి కుటుంబంలోకి సభ్యత్వ నమోదు ద్వారా ప్రతి ఒక్కరూ చేర్చాలని, అలా చేయడం ద్వారా బూత్ స్థాయి లో పార్టీ పటిష్టంగా అవుతుందని తెలిపారు బడంగ్ పేట్ కార్పొరేషన్ లో అతి పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ రానున్న రోజుల్లో అవతరించబోతుందని ఆ లక్ష్యం కోసం మనందరం కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదారి జంగయ్య యాదవ్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేటర్లు దడిగ శంకర్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, తర్రే మల్లేష్ యాదవ్, జక్కిడి మధుసూదన్ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్లు పెత్తుల పుల్లారెడ్డి, రాజు ముదిరాజ్, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి జోరాల ప్రభాకర్, ఏనుగు రాంరెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, ఓబిసి మోర్చా నాయకులు లాలం సందీప్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షులు నివేదిత, మంగపతి, సాయి సంతోష్, నర్సింగ్ యాదవ్, క్యారగారి అరవింద్, మధు, ప్రవీణ్ గౌడ్ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు









# రైతులను, నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్

**ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్**

**హైదరాబాద్, అక్టోబర్ 5, నవభూమి ప్రతినిధి-** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మోసాలు, ఎగవేతలు,అబద్ధాలు. హామీ ఇచ్చారు రైతు భరోసా అని ఎగబెట్టారు.

2 లక్షల రుణమాఫీ అన్నారు ఎగబెట్టారు. సంవత్సరం లో 2 లక్షల ఉద్యోగాలు అన్నారు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. మేము ఇచ్చిన 30 వేల ఉద్యోగాలను ఇవాళ కాంగ్రెస్ పార్టీ ఇచ్చామని చెప్పుకుంటుంది. ఇవాళ్టి కి పది నెలలు అయింది అంటే 300 రోజులు మహా ఇంకా 65 రోజులు మాత్రమే మిగిలి ఉంది ఇంకా ఎప్పుడు ఉద్యోగాలు ఇస్తారు. రైతులను మోసం చేసింది,నిరుద్యోగులను మోసం చేసింది.పెన్షన్ దారులను మోసం చేసింది..ఇవాళ అన్నింటికంటే మాదిగలను వంచించి మోసం చేసింది. ఆనాడు ముఖ్యమంత్రి చెప్పిన మాటలు ఏంటి.చేవెళ్ల డిక్లరేషన్ లో చెప్పారు.రాహుల్ గాంధీ మాట్లాడారు.మల్లికార్జున ఖర్గే మాట్లాడారు.వర్గీకరణ కు కట్టుబడి ఉన్నాం అమలు చేస్తామని చెప్పారు. వర్గీకరణ చేయించి వెంటనే అమలు చేస్తామని చెప్పారు. వర్గీకరణకు ఆమోదం వచ్చి రెండు నెలలు దాటింది.ఇప్పట్టివరకు అమలుకు నోచుకోలేదు. వర్గీకరణకు అమలు చేయకుండా ఎలాంటి నియామకాలు జరుపమని నిండు అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. ఇవాళ డిఎస్సి ఫలితాలు విడుదల చేశారు ఎప్పుడు అమలు చేస్తారు. అక్టోబర్ 9న వారికి అపోయింట్మెంట్ లెటర్ ఇస్తామని





అంటున్నారు మరి ఎప్పుడు అమలు చేస్తారు. వర్గీకరణ అమలు చేసే వరకు ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వం,ఎలాంటి నియామకాలు చేయం అన్నారు.

ఎస్సి వర్గీకరణ పై ఎన్నో కమిషన్ లు వేసిన చరిత్ర ఈ కాంగ్రెస్ పార్టీది కానీ అమలు మాత్రం చేయలేదు. మాట ఎందుకు ఇచ్చారు మాట ఎందుకు తప్పారు అని ముఖ్యమంత్రి ని నేను నిలదిస్తున్న. మీరు రిజర్వేషన్లు అమలు చేస్తారా చేయరా....ఈ మాదిగలను అన్ని వర్గాలను మోసం చేసినట్టే చేస్తారా. ఇంత అన్యాయమా....కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టారు.మాట తప్పారు. రిజర్వేషన్లు అమలు చేయడానికి మీకు వచ్చిన ఇబ్బంది ఏంది. దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థుల చదువుకు ఆర్థిక



సహాయం చేస్తామని అన్నారు ఏమైంది. అసెంబ్లీ సాక్షిగా మేము ఆర్డినెన్స్ తెచ్చి మేము రిజర్వేషన్లు అమలు చేస్తాను అని ముఖ్యమంత్రి చెప్పాడు ఏమైంది. మాట ఇచ్చి మాట తప్పారు. ఎందుకు మాట తప్పారు. మీ మాటకు విలువ లేదా....మీ పదవికి విలువ లేదా చెప్పాలి.అసెంబ్లీ విలువ లేదా...ఆ సభకు విలువ లేదా.

# ఘనంగా ఏఏన్ఆర్ సిల్క్స్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథిగా ఎల్‌బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి:** శనివారం రోజు ఎల్ బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి గడ్డిఅన్నారం డివిజన్ లో సీనియర్ నాయకులు బర్ల శివరాం,సాయి కృష్ణ నూతన కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఏన్ఆర్ సిల్క్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్,డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్,యదా శంకర్,ప్రదీప్ గౌడ్,విక్కీ,రాములు పాల్గొన్నారు

# త్యాగరాయ గాన సభలో కళా నిలయం ఆధ్వర్యంలో దసరా పురస్కారాలు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి:** త్యాగరాయ గాన సభ చిక్కడపల్లిలో కళానిలయం ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా పురస్కారాలు 2024 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినీ హీరోయిన్ ఈస్టర్ నోరోనహ సరస్వతీ ఉపాసకులు శ్రీదైవజ్ఞ శర్మ డాక్టర్ లయన్ రామచంద్రరావు ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నాట్య కళా రత్న డాక్టర్ వంశీ రామరాజు తదితరులు పాల్గొన్నారు. 50 మంది చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు స్వధర్మయోగి డాక్టర్ లయన్ యస్ రామచంద్రరావు లను ఘనంగా సత్కరించారు. గత 20 సంవత్సరాలుగా యోగ విద్య ప్రచారం చేస్తున్నందుకు లభించినటువంటి ఈ చిరు సత్కారానికి సంతోషం వ్యక్తం చేస్తున్నానని ప్రముఖ యోగా గురువు నవ భూమి పత్రికకు తెలిపారు. ప్రముఖ సినీనటి నోరోనహా మాట్లాడుతూ కళలను ప్రోత్సహించే బాధ్యతను ప్రభుత్వం చేపట్టి వారిని ఉన్నతమైన స్థాయిలలో నడిపించడానికి కావలసిన మార్గాలను చూపించాలని కోరారు.

# ట్రస్మా పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి:** సైన్స్ అకాడమీ సంస్థ సహాయత ట్రస్ట్ మరియు తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) ల తో కలసి టెక్ మహింద్రా ఫౌండేషన్ ఆర్థిక సహకారం తో సంయుక్తంగా ట్రస్మా పాఠశాలల ఉపాధ్యాయులకు 26 సెప్టెంబర్ నుండి 5 రోజుల పాటు సైన్స్ ప్రాటికల్స్ పై శిక్షణ తరగతులు హైదరాబాద్ లో నారాయణగూడ లోని సైన్స్ అకాడమీ ప్రాంగణం లో నిర్వహించారు ఉపాధ్యాయులు ఈ శిక్షణ తరగతులలో ఉత్సాహంగా పాల్గొన్నారు, ఈ తరగతుల వలన అనేక కొత్త విషయాలను, భోదాన పద్ధతులను నేర్చుకున్నామని తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, జనగాం, మెహబూబాబాద్ జిల్లాల నుండి ట్రస్మా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సైన్స్ అకాడమీ సంస్థాపకులు లతీఫ్ గారు, రిసోర్స్ పర్సన్ సత్యానంద్ గారు, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మాధుసూదన్ గారు ముగింపు కార్యక్రమం లో పాల్గొన్నారు. ట్రైనింగ్ లో పాల్గొన్న ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు అందజేశారు. తదుపరి అక్టోబర్ 2 వ తేదీ నుండి ప్రాథమిక తరగతులకు బోధించే ఉపాధ్యాయులకు, అక్టోబర్ 5వ తేదీ నుండి 5 రోజుల పాటు భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం భోదించే ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు జరుగుతాయని, ఈ అవకాశాన్ని ట్రస్మా పాఠశాలలు ఉపోయోగించుకోవాలని మరియు ఇంత చక్కని శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న సైన్స్ అకాడమి, సహాయత ట్రస్ట్, టెక్ మహీంద్రా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతఅభినందనలు, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి రమేష్ రావు కోశాధికారి రాఘువేంద్ర రెడ్డి తెలిపారు.

# దశాబ్దాల నిరీక్షణకు పడిన తెర



**హైదరాబాద్, అక్టోబర్ 5, నవభూమి ప్రతినిధి–** మూడు దశాబ్దాలుగా ప్రమోషన్ కోసం వేచి చూస్తున్న జూనియర్ అసిస్టెంట్ లకు గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నది, జీవో 134 ద్వారా 33 మంది జూనియర్ అసిస్టెంట్ లకు గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతి, సెక్రటేరియట్ లో మంత్రి సురేఖ చేతుల మీదుగా ప్రమోషన్ పత్రాల స్వీకరణ, ఆనందభాష్పాలు రాల్చిన నూతన ఈవోలు, దసరా పండుగ వారం రోజుల ముందుగా వచ్చిందని సంతోషం వ్యక్తం చేసిన ఈవోలు, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తుందనడానికి వీరి ప్రమోషన్లే ప్రత్యక్ష ఉదాహరణ అన్న మంత్రి, ఇప్పటికే గ్రేడ్ 1, గ్రేడ్ 2 ఈవోలుగా పలువురికి ప్రభుత్వం ప్రమోషన్లు కల్పించిన విషయాన్ని గుర్తు చేసిన మంత్రి సురేఖ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులను అణచివేసిందని ఆగ్రహం, దేవాలయాల ప్రగతికి, దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు ఉద్యోగులు పునరంకితం కావాలని కోరిన మంత్రి, సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. పదోన్నతి కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన జూనియర్ అసిస్టెంట్స్ కు గ్రేడ్ 3 ఈవోలుగా దేవాదాయ శాఖ ప్రమోషన్ కల్పించింది. జీవో 134 ద్వారా మొత్తం 33 మంది జూనియర్ అసిస్టెంట్ లు ఈవోలుగా పదోన్నతి పొందటంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీవ్ర అణచివేతకు గురైన తమకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో న్యాయం లభించిందని ఉద్యోగులు భావోద్వేగానికి గురైన సన్నివేశాలకు నేడు తెలంగాణ సెక్రటేరియట్ వేదికగా నిలిచింది. తమకు దసరా పండుగ వారం రోజులు ముందుగానే వచ్చిందని వారు అమితానందాన్ని వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ చేతుల మీదుగా వీరంతా నేడు ప్రమోషన్ పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఈవోలు మంత్రివర్యులు సురేఖ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు, అడిషనల్ కమిషనర్ జ్యోతి, దేవాదాయ శాఖ దేవాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, పదోన్నతి పొందిన ఈవోలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, 33 మంది జూనియర్ అసిస్టెంట్లకు గ్రేడ్ 3 ఈవోలుగా తన చేతుల మీదుగా ప్రమోషన్ పత్రాలు అందివ్వడం చాలా ఆనందంగా వుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఒక సంతకంతో వారికి ప్రమోషన్లు కల్పించేందుకు కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులను తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని అన్నారు. ఉద్యోగులకు సంబంధించిన ప్రమోషన్స్ అనేవి సాధారణ ప్రక్రియలో భాగమనీ, అటువంటి ప్రమోషన్స్ ను కూడా చేపట్టకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులను మానసికంగా హింసించిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు, ఉద్యోగులకు సంబంధించిన ఏ సమస్యనైనా త్వరిత కాలంలోనే పరిష్కరిస్తుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. నాడే వారికి ప్రమోషన్స్ వచ్చుంటే వారి సేవలతో దేవాదాయ శాఖ మరింత బలోపేతమయ్యేదనీ, పెండింగ్ సమస్యలకు పరిష్కారం లభించేదని అన్నారు. ఇప్పటికే గ్రేడ్ 1, గ్రేడ్ 2 ఈవోలుగా పలువురికి ప్రభుత్వం ప్రమోషన్లు కల్పించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. కొత్త ఈవోలుగా బాధ్యతలు చేపట్టిన ఉద్యోగులు దేవాలయాల అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మంత్రి సూచించారు. దేవాదాయ శాఖ భూముల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి, దేవాదాయ భూములకు జీయో ట్యాగింగ్ వంటి నిర్ణయాలతో దేవాదాయ శాఖ ఆస్తులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుదిట్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని అన్నారు. కోర్టు కేసుల్లో వున్న దేవాలయ భూములకు విముక్తి ప్రసాదించేందుకు దేవాదాయ శాఖ లీగల్ ఆఫీసర్ ను నియమించనుందని మంత్రి తెలిపారు. మంత్రిని ఉద్వేగంతో హత్తుకున్న పదోన్నతి పొందిన ఈవో కూతురు, తన తండ్రి ప్రమోషన కోసం యావత్ కుటుంబం కండ్లు కాయలు కాసేలా ఎదురుచూసిందని పదోన్నతి పొందిన ఎఓ ఈవో కూతురు అన్నారు. గత పదేళ్ళుగా తన తండ్రికి ఎప్పుడు ప్రమోషన్ వస్తుందా అంటూ ప్రతి రోజు అడిగేదానన్ని అన్నారు. దశాబ్దాలుగా వేచి చూస్తున్న తన తండ్రికి మీ హయాంలో ప్రమోషన్ రావడం ఎంతో సంతోషాన్నిచ్చిందంటూ భావోద్వేగంతో మంత్రి సురేఖను హత్తుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ ఆమెను భుజం తట్టారు. ఇక నుంచి ఆలయ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తరపున చేయాల్సిన కార్యక్రమాలను నిబద్ధతతో చేపడతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ దేవాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రంగారెడ్డి మాట్లాడుతూ, ఈ రోజు తమ జీవితంలో మరిచిపోలేని అద్భుతమైన రోజని అన్నారు. గత ప్రభుత్వంలో తాము ప్రమోషన్ల విషయంలో తీవ్ర అణచివేతకు గురయ్యామని అన్నారు. దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో తమకు న్యాయం లభించిందని ప్రమోషన్ పొందిన పలువురు ఈవోలు ఈ సందర్భంగా ఆనందభాష్పాలు రాల్చారు. మంత్రి సురేఖ ఆదేశాలను అనతి కాలంలోనే అమలుపరిచిన దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావుకు వారు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో మరణించిన ఓ ఆలయ ఉద్యోగికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, సమావేశం నిమిషం పాటు మౌనం పాటించింది.

# ఎంఎల్ఆర్ కళాశాలను ముట్టడించిన యూత్ కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5:(నవభూమి ప్రతినిధి)** విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేయడానికి నిరసనగా శనివారం ఎంఎల్ఐ టి కళాశాలను యూత్ కాంగ్రెస్ నాయకులు ముట్టించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కోక విద్యార్థి నుంచి పెద్ద మొత్తంలో ఫీజులు చేస్తున్నారనీ విమర్శించారు.అధిక మొత్తం లో వసూలు చేసిన ఫీజులను తిరిగి విద్యార్థులకు ఇవ్వాలని యూత్ నాయకులు డీమాఃడ్ చేశారు.శనివారం ఎం ఎల్ఆర్ కళాశాలను ముట్టడించారు.అనంతరం కళాశాల అడ్మినిస్ట్రేటివ్ గణేష్ కు వారి డిమాండ్లను అందించారు. కళాశాలపై అయ్యర్ ఎడ్యుకేషన్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫీజుల విషయం లో విద్యార్థులను వేధిస్తే, బాగుండదన్నారు.మట్టడిలో యూత్ నాయకులు భరత్ రెడ్డి, మనిష్ యాదవ్, మహెందర్ రెడ్డి,గణేష్ తో పాటు, విద్యార్థులకు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలో పాల్గొన్న కొలను హనుమంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 5: ( నవభూమి ప్రతినిధి)** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుందిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్, బహదురుపల్లి ఇందిరమ్మ కాలనీ ,125 డివిజన్ ఉషోదయ కాలనీ లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ,సుఖ:సంతషలతో ఉండాలని అమ్మవారిని కొరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారులి ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ , బాండ నర్సింహా, ఏలుగారి వేణు కుమార్ , పరుశురామ్ గౌడ్ , ధర్మ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు , పద్మ రావు సిద్దనోల సంజీవ రెడ్డి, 125డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్ ,లాల్ మొహమ్మద్, నర్సింగ్ రావు, శ్రీనివాస్ రావు, అకుల హరికిరణ్ , విజయ భాస్కర్ రెడ్డి, రాజు చారీ , అజయ్ , అమీర్ అలీ, ఖలీమ్ మరియు ఉషోదయ కాలనీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.








# కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు వేతన సవరణలు కల్పించాలి

■ జేఎన్టీయూహెచ్ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు



**కూకట్‌పల్లి, అక్టోబర్ 05, (నవభూమి ప్రతినిధి) :** కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సరైన పని పరిస్థితులు, వేతన సవరణలు కల్పించాలని జేఎన్టీయూహెచ్ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఒక ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల వేతనాలు, బకాయిల కోసం జీఓ ఎంఎస్ నంబర్ 11 యొక్క సంపూర్ణ అమలుకు సంబంధించి శనివారం మొదటి రోజు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాదు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, జీఓ ఎంఎస్ నంబర్ 11 అమలుకు సంబంధించి వేతన సవరణలు, బకాయిల చెల్లింపులను సాధించడానికి నిరసనలకు దిగామన్నారు.ఈ జీవో నెంబర్ జీఓ ఎంఎస్ నంబర్ 11 అనేది 2018 ఏప్రిల్ 18న జారీ చేశారన్నారు. ఇట్టి జీవోను ఇప్పటివరకు ఆర్హత ఉన్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు పూర్తిస్థాయిలో అమలు పరిచే విషయంలో యూనివర్సిటీ అధికారుల నుండి పాక్షిక స్పందన కూడా రావడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం జీఓ ఎంఎస్ నంబర్ 11 ను దాదాపు 6 సంవత్సరాల క్రితం జారీ చేశారని, దీని ద్వారా ఆదేశించిందన్నారు. ఈ జీవో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో పూర్తిస్థాయిలో అమలు పరుస్తుండగా, ఇప్పటి వరకు ఈ సమస్య జేఎన్టీయూ హెచ్ లో మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. వేతన సవరణలు, బకాయిల చెల్లింపులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా, కాంట్రాక్టు అధ్యాపకులు శాంతియుత నిరసన కార్యకలాపాలు ప్రారంభించేందుకు నిర్ణయించారన్నారు. ఈ నిరసన రెండు దశల్లో కొనసాగుతుందదని వారు తెలిపారు. మొదటి దశ15 రోజులపాటు రిలే దీక్షలు ఉంటాయని, ఇందులో అధ్యాపకులు శాంతియుత నిరసనల్లో పాల్గొంటారన్నారు. తరగతి కార్యక్రమాలు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతాయన్నారు. రెండవ దశలో రిలే దీక్షలు ముగిసే సమయానికి సమస్య ఇంకా కూడా పరిష్కారం కాకపోతే, నిరసనలు పూర్తి స్థాయి సమ్మెగా మారుతుందన్నారు. అందులో తరగతులు నిలిపివేస్తారు, ఇది పూర్తిగా శాంతియుతంగా, అహింసాత్మకంగా ఉంటుందన్నారు. జేఎన్టీయూహెచ్ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు సమస్యను చర్చల ద్వారా, చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించుకునేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. యూనివర్సిటీ అధికారులు వెంటనే జీవో అమలు చేయాలని, వేతనాలు, బకాయిలను విడుదల చేయాలని కోరారు. మీనమేషాలు లెక్కిస్తూ, కాలయాపన చేస్తూ, ఇలాగే సమస్యను పరిష్కరించకుండా ఉంటే, నిరసనలు మరింత తీవ్రంగా మారకుండా ఉండాలంటే అధికారుల నుండి నిర్ణీత సమయంలో అర్థవంతమైన స్పందన కోరారు. అధికారులు వేగంగా చర్యలు తీసుకుంటారని, తద్వారా విద్యా కార్యకలాపాలు అంతరాయం లేకుండా కొనసాగించాలన్నారు.

# ఎంపీ వద్దిరాజు విద్యార్థులకు హితవు







**హైదరాబాద్, అక్టోబర్ 5, నవభూమి ప్రతినిధి-** విద్యార్థులు తాము ఎంపిక చేసుకున్న అంశంలో,రంగంలో గొప్పగా రాణించేందుకు ప్రణాళికాబద్ధంగా,క్రమశిక్షణ, అంకితభావంతో ముందుకు సాగాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర హితవు పలికారు.హైదరాబాద్ దసపల్ల హొటల్ కన్వెన్షన్ హాలులో "రూట్స్ ఇనిస్టిట్యూషన్స్"స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఉత్తేజిత ప్రసంగం చేశారు.తమ పిల్లలు గొప్పగా చదువుకుని జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు గాను తల్లిదండ్రులు తాము పడుతున్న కష్టాన్ని బయటకు కనిపించనివ్వరన్నారు.జీవితంలో స్థిరపడిన తర్వాత తల్లిదండ్రులకు ఎటువంటి కష్టం కలిగించకుండా వారి శేష జీవితం సాఫీగా సాగేలా చూడాలని విద్యార్థులకు ఉద్బోధించారు.చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి చూపాలని,ఆ రంగంలో కూడా అవకాశాలు మంచి ఉన్నాయంటూ.. సచిన్ టెండూల్కర్, అజహరుద్దీన్, మహ్మద్ సిరాజ్,నిఖత్ జరీన్,సాథుల మేఘన, శ్రీకాంత్ తదితరులను ఎంపీ రవిచంద్ర ఉదహరించారు.అదేవిధంగా రాజకీయాలలో కూడా రాణించవచ్చని,వచ్చే ఎన్నికలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్స్ అమలవుతాయని, అసెంబ్లీ,పార్లమెంట్ నియోజకవర్గాల సంఖ్య కూడా పెరుగుతుందని వివరించారు.తాను 30ఏండ్ల కిందట గ్రానైట్ కంపెనీ స్థాపించి కష్టపడి ఈ స్థాయికి ఎదిగానన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలతో పలువురు ఉన్నతాధికారులు సంప్రదించడంతో ఢిల్లీలోని జాతీయ పోలీస్ అకాడమీకి,ఆ తర్వాత ఇండియా గేట్ వద్ద నెలకొల్పిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నాణ్యమైన బ్లాక్ గ్రానైట్స్ ను తమ గాయత్రి కంపెనీ నుంచి అందజేశానని ఎంపీ వద్దిరాజు వివరించారు.సన్నిహితులు పడాల భిక్షపతి 30ఏండ్ల కిందట నెలకొల్పిన ఈ రూట్స్ విద్యా సంస్థ శాఖోపశాఖలుగా విస్తరించాలని,ఇంకా వేలాదిమందిని ఉన్నత విద్యావంతులుగా, గొప్ప పౌరులను దేశానికి అందించాలని మనసారా కోరుకుంటున్నానంటూ అభినందనలు తెలిపారు.ఈ పోటీ ప్రపంచంలో ఎన్నో మంచి అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు కష్టించి, ఏకాగ్రత,ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఎంపీ రవిచంద్ర పట్టాలు అందుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పారు, ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు పలువురు విద్యార్థులకు పట్టాలు, వివిధ అంశాలలో ప్రతిభ కనబర్చిన వారికి జ్ఞాపికలు ప్రదానం చేశారు.విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగిన ఈ స్నాతకోత్సవంలో ఆదాయపు పన్ను కమిషనర్ బత్తుల బాలకృష్ణ,బొండాడ ఇంజనీరింగ్ గ్రూప్ ఛైర్మన్ రాఘవేంద్రరావు,రూట్స్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు పడాల భిక్షపతి తదితర ప్రముఖులు ప్రసంగించారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు విద్యార్థినీ విద్యార్థులు అతిథులకు ఘనంగా స్వాగతం పలికి వేదికపైకి గౌరవంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా "రూట్స్" ఛైర్మన్ పడాల భిక్షపతి ఎంపీ వద్దిరాజును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.విద్యార్థినీ విద్యార్థులు,అధ్యాపకులు, సిబ్బంది అతిథులతో ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమానికి వందలాది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# ఎమెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసిన బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ :(నవభూమి ప్రతినిధి)** బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమెల్యే కెపి వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలసి కేక్ కట్ చేయించి శాలువాలు, పూలమాలతో సత్కరించారు.

# కేపీహెచ్బీలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరీ సతీష్ రెడ్డి దంపతులు





**కూకట్ పల్లి, అక్టోబర్ 05, (నవభూమి ప్రతినిధి) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కేపీహెచ్ బీ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఆయన సతిమణి శేరి మమతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నృత్య కళాకారులకు ప్రోత్సహకాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జార్జ్, హార్బర్, రాజేష్ గౌడ్, లక్ష్మి, రేష్మ, మేకల మైకల్, ప్రవీణ్ కుమార్, నలినీకాంత్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీకాంత్ గుప్తా, లక్ష్మీనారాయణ, రామకృష్ణారెడ్డి, ఆర్కే మనీ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాదారులపై కేసు నమోదు

**టేకులపల్లి అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి :** పశువుల అక్రమ రవాణా చేస్తున్న 4గురిపై కేసు నమోదు చేసినట్టు టేకులపల్లి ఎస్ఐ సురేష్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం సమయంలో బొలెరో వాహనంలో 8ఆవు పెయ్యలను అక్రమంగా తరలిస్తున్న బేతంపూడికి చెందిన శ్యామ్, నరేష్, ఖాసీం (పాల్వంచ ), మోబిన్ (ఎల్లందు ) లపై కేసు నమోదు చేసి, పట్టుబడిన పెయ్యలను పాల్వంచ గోశాలకి పంపించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు

# తండ్రిని గొడ్డలితో నరికి చంపిన తనయుడు

- కుటుంబ కలహాలతో ఈ ఘటన
- తరచూ మద్యానికి డబ్బులు అడిగినందుకు ఈ దారుణం
- క్షణికావేశంలో తండ్రిని చంపిన తనయుడు

**శంషాబాద్ నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 07-** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ఊట్పల్లి గ్రామంలో దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి, మృతుడి కుటుంబ సభ్యులు తెలియజేసిన వివరాల ప్రకారం. కోటిపల్లి గ్రామానికి చెందిన ఆకుల రాములు(52), పోచమ్మ దంపతులకు నలుగురు కూతుళ్లు, కుమారుడు శివకుమార్ ఉన్నారు. రాములు గతంలో కొన్నేళ్లపాటు సెక్యూరిటీ గార్డ్ గా పని చేశాడు ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. కొంతకాలంగా ఆయన మద్యానికి బానిస అయ్యాడు. రోజు మద్యం తాగుతూ కుటుంబ సభ్యులతో గొడవపడుతూ వేధించసాగాడు. డబ్బుల కోసం కూడా వేదిస్తున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం రాములు తన కుమారుడు శివ కుమార్ ను మద్యం కోసం డబ్బులు అడిగాడు. దీనికి అతడు నిరాకరించాడు అనంతరం శివకుమార్ తాను నడిపె ఆటోను తీసుకొని




బయటకు వెళ్లిపోయాడు. మధ్యాహ్నం సమయంలో రాళ్లగూడ ప్రాంతంలో రాములు తన కొడుకు ఆటోను చూసి ఆపమని అడిగాడు. శివకుమార్ ఆటోను ఆపకుండా అలాగే వెళ్లిపోయాడు. రాములు ఇంటికి వెళ్లి గొడ్డలి తీసుకొని కుమారుడు ఉండే అతడి అత్తగారింటికి వెళ్ళాడు. రాములు తన కొడుకు పై దాడి చేసే యత్నం చేశాడు. క్షణికావేషానికి గురైన శివకుమార్ తన తండ్రి చేతుల్లో నుంచి గొడ్డలి లాక్కొని అతడి కాళ్ళపై, ఆ తర్వాత వీపుపై నరకడంతో ఒక్కసారిగా రాములు కుప్పకూలిపోయాడు. ఘటన స్థలంలో రాములు భార్య పోచమ్మ కూడా ఉంది. అనంతరం తీవ్రంగా గాయపడిన రాములు ను కోటిపల్లి వెంకటేశ్వర కాలనీ లోని ఇంటికి తీసుకెళ్లారు. కొద్దిసేపటి తర్వాత రాత్రి సుమారు 7 గంటలకు రాములు మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలియజేసారు.

# కెసిఆర్ తలపెట్టిన నార్త్ సిటీ మెట్రోను సాధించే వరకు పోరాటం కొనసాగిస్తాం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ అక్టోబర్ : ( నవభూమి ప్రతినిధి)** మహానగరానికి ఉత్తరం వైపు గల నార్త్ సిటీకి మెట్రోను విస్తరించాలని కోరుతూ ఈ నెల 7వ తేదీన ఆదివారం ఉదయం 9:00 గంటలకు మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో జీడిమెట్ల విలేజ్ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించే మహా ధర్నా మద్దతు నివ్వాలని కోరుతూ మెట్రో సాధన సమితి సభ్యులు ఈరోజు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని పేట్ బషీరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో కలసి వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఉత్తర భాగం మరింత వేగవంతంగా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో పెద్దలు కెసిఆర్ గత బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో జెబిఎస్ నుంచి అల్వాల్ మీదుగా తూముకుంట మార్గంతో పాటు పారడైజ్ నుంచి బోయిన్ పల్లి, సుచిత్ర, కొంపల్లి మీదుగా మేడ్చల్ వరకు మెట్రో రైలు విస్తరణ పై సర్వే సంస్థలకు పనులను అప్పగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పనులను పక్కనపెట్టి ఫోర్త్ సిటీ అంటూ నూతన మార్గానికి మెట్రోను విస్తరిస్తుంది. నిత్యం లక్షల మంది ఉద్యోగులు సుచిత్ర, కొంపల్లి, కుత్బుల్లాపూర్, ప్రాంతాల నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. అతివేగంగా అభివృద్ధి చెందుతున్న నార్త్ సిటీకి మెట్రో సాధనకై కృషి చేస్తున్న మెట్రో సాధన సమితికి నా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, జార్జి, ఓరుగంటి వెంకట్, పుప్పాల నాగరాజు, మూర్తి, రవి రావు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు..

# పాండురంగాపురం ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు

**పాల్వంచ అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** మండల పరిధి లోని పాండురంగాపురం గ్రామస్తులు, రైతులు తమ గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు తమ మద్దతు ప్రకటించారు. శనివారం అయన దీక్ష శిభీరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు పాండురంగాపురం గ్రామస్తులు తమ గ్రామం లో నెలకొన్న అనేక సమస్యల మీద పార్టీల కు, కులాలకు, మతాలకు అతీతంగా పోరాటం చెయ్యడం చాల గొప్ప విషయమన్నారు. ఈ పంచాయితీ లో భూమి ఉన్న ప్రతి రైతులకు తక్షణమే ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణ మాఫీ చెయ్యాలని, అదే విధంగా ధరణి రద్దు చేసి, అర్హులైన రైతులందరికీ పట్టా పాస్ బుక్స్ ఇవ్వాలని అన్నారు. పాండురంగాపురం లోని ప్రతి రైతు కు రైతు బంధు భీమా



సదుపాయం కల్పించాలని అన్నారు. పాండురంగాపురం పంచాయితీ లో పండిస్తున్న ఫామాయిల్ రైతులకు డ్రిప్ సబ్సిడీ ఇవ్వాలని అన్నారు. ఈ పంచాయతీ లోని లోని తుమ్మల చెరువుకు,ఎర్రగడ్డ చెరువులకు రహదారులు ఏర్పాటు చెయ్యాలని కోరారు. సియస్ఆర్ ఫండ్స్ ను పాండురంగాపురం గ్రామ అభివృద్ధికి కేటాయించాలని అన్నారు. ఈ గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులు చేసే ఎటువంటి ఉద్యమానికైనా బీజేపీ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# ఉత్సాహంగా కొనసాగుతున్న సీఎం కప్ 2024 టార్చ్ రిలే ర్యాలీ

**హైదరాబాద్, అక్టోబర్ 5,నవభూమి ప్రతినిధి–** ప్రతినిధిఈ శనివారం నాడు కామారెడ్డి నిజామాబాదు జిల్లా కేంద్రాల్లో కొనసాగిన టార్చ్ రిలే ర్యాలీ పాల్గొన్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అంతర్జాతీయ బాక్సర్హుసముద్దీన్, మారుమూల ప్రాంతాల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి వారిని ఛాంపియన్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 20 24 విజయవంతం చేయడానికి పల్లె పట్టణ క్రీడాకారులను భాగస్వామ్యం చేయడానికి సంకల్పించిన టార్చ్ రిలే ర్యాలీ ఈరోజు కామారెడ్డి నిజామాబాద్ జిల్లాల్లో క్రీడాకారులు యువకుల ఉత్సాహాలు కేరింతల మధ్య కొనసాగింది. యువకులు క్రీడాకారులు స్వచ్ఛందంగా తరలివచ్చి జాతీయ జెండాలు చేపట్టి ర్యాలీలో పాల్గొంటున్నారు. ఈరోజు కామారెడ్డి లో జరిగిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగవన్ ప్రారంభించారు అనంతరం నిజామాబాదులో జరిగిన కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, అర్జున అవార్డు గ్రహీత బాక్సర్ హుస ముద్దీన్ పలువురు క్రీడా సంఘ ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు









# పెద్దమ్మ తల్లి సేవలో అందెల

## హిందూ దైవ కార్యాలలో ప్రతి ఒక్కరం పాల్గొని ఐక్యం కావాలి

**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :**మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లోని తిమ్మాపురం గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మన ధర్మాన్ని ఎప్పటికప్పుడు కాపాడుకుంటూ ఉండాలని అన్నారు, గ్రామంలో నూతన దేవాలయం నిర్మించుకోవడం సంతోషకర విషయమని అన్నారు, అదేవిధంగా పెద్దమ్మ తల్లి ఆశీస్సులు తిమ్మాపూర్ గ్రామ ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు అనంతరం ఆలయ కమిటీ ముదిరాజ్ సంఘం సభ్యులందరూ కలిసి శ్రీరాములు ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం మాజీ ఎంపీపీ మంద జ్యోతి పాండు, అసెంబ్లీ కన్వీనర్, దేవేందర్ రెడ్డి గారు, అమరేందర్ రెడ్డి, బిక్షపతి, రాజేందర్ రెడ్డి, తారే మల్లేష్ యాదవ్, ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు







# ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్, అక్టోబర్: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి, దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికలు అందజేశారు. పలువురు తమ కాలనీలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వారి సమస్యలు విన్న మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఇందిరా ఫెలోషిప్‌ని ఉత్తేజం చేస్తాం

## మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి




**కూకట్ పల్లి, అక్టోబర్ 05, (నవభూమి ప్రతినిధి) :** మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఇందిరా ఫెలోషిప్ ని ఉత్తేజం చేస్తామని మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి నివాసంలో ఇందిరా ఫెలోషిప్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరా ఫెలోషిప్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టిందే ఇందిరా ఫెలోషిప్ అని అన్నారు. ఇందిరా ఫెలోషిప్ ని నిర్మాణాత్మకంగా అన్ని నియోజకవర్గాల్లో బలోపేతం చేస్తామని అన్నారు. ఇందిరా ఫెలోషిప్ కో ఆర్డినేటర్ వై విజయ లక్ష్మి మాట్లాడుతూ రాజకీయ రంగంలో మహిళలకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో ఇందిరా ఫెలోషిప్ ప్రారంభించబడిందన్నారు. ఒక్క సంవత్సరం తక్కువ వ్యవధిలో 300 కంటే ఎక్కువ మంది సభ్యులు 28 రాష్టాలు, దేశ వ్యాప్తంగా 350 బ్లాక్ లలో 31000 మంది సభ్యులతో 4300 శక్తి క్లబ్ లను స్థాపించారన్నారు. శక్తి అభియాన్ ఏర్పాటు, నిర్వహణకు నోడల్ పాయింట్ గా పనిచేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానాల ప్రకారం రాజ్యాంగ స్ఫూర్తితో వనరులు, అవకాశాలు, అధికార నిర్మాణాలలో యాభై శాతం వాటా సాధించటమే మహిళల లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, ఇందిరా ఫెలోషిప్ మహిళలు పాల్గొన్నారు.

# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**హైదరాబాద్, అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి-** డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను శనివారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనుసూయ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# మద్దెల చెరువులో ఆక్రమణలను కూల్చివేసిన హైడ్రా అధికారులు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్:(నవభూమి ప్రతినిధి)** గాజులు రామాపురం ముద్దుపేరు చెరువు లో అక్రమణలను హైడ్రా అధికారులు కూల్చి వేశారు. సర్వేనెంబర్ 335లో 8ఎకరాలు కబ్జా కు గురైనా విషయం తెలిసిందే. మద్దేల చెరువు ఆక్రమణ లను హైడ్రా అధికారులు సిబ్బంది జేసిబితో శ్రీహరితో పాటు,అందులో వెలిసిన ఆక్రమణలను కూల్చివేశారు.














# బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పుట్టిన రోజు వేడుకలు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు. బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ జన్మదిన సందర్భంగా శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు... అనంతరం నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.











# కల్లుగీత కార్మికులు భద్రతా చర్యలు తప్పక పాటించాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 5(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ మండల కు చెందిన 10 మంది, బాచుపల్లి మండలానికి చెందిన ఇద్దరికి, దుండిగల్ మండలానికి చెందిన ఇద్దరు చొప్పున 14 మంది కల్లు గీత కార్మికులకు జిల్లా ఎక్సైజ్ శాఖ ద్వారా మంజూరైన కాటమయ్య కిట్ లను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కల్లుగీతనే కులవృత్తిగా నమ్ముకొని జీవిస్తున్న కార్మికుల అభివృద్ధికి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రారంభించిందని అందులో భాగంగానే కాటమయ్య రక్ష కిట్లను అందజేస్తున్నామన్నారు. కల్లు గీత కార్మికులు ఈ రక్షణ కవచాలను తప్పనిసరిగా వినియోగించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ యాదయ్య, ఎస్సై రవి రాథోడ్, బీసీ కార్పొరేషన్ అధికారులు పి.రాజేశ్వర్, మొహీద్ ఖాన్, కమల్ దాస్, పి. శ్రీనివాస్, గౌడ సంక్షేమ సంఘం సభ్యులు నరేందర్ గౌడ్, ఎ. సంతోష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, కృష్ణా గౌడ్, సురేష్ గౌడ్, బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు







# భాగ్యరథి డిగ్రీ కాలేజీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## ■ రాయల్ కాలేజ్‌లో బతుకమ్మ వేడుకలు

**కుత్బుల్లాపూర్ అక్టోబర్,5:(నవభూమి ప్రతినిధి )** భాగ్యరథి డిగ్రీ కాలేజీ విద్యార్థినులు సంప్రదాయ లంగా ఓణిలో అందంగా అలంకరించుకొని బతుకమ్మ వేడుకలను కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. వారు పూలకోనల చుట్టూ ఆడుతూ, జానపద గీతాలను పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. కళాశాల ప్రాంగణం వర్ణరంజితంగా మరియు ఉత్తేజకరంగా కనిపించింది. ఈ కార్యక్రమానికి అకాడమిక్ డైరెక్టర్ నల్ల జయ శంకర్ గౌడ్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ మరియు డైరెక్టర్ చల్లా గోవింద రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

**రాయల్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు**

చింతల్ లోని రాయల్ డిగ్రీ కళాశాలలో నాలుగో రోజు బతుకమ్మను జరుపుకున్నారు. చందమామ, వలలో, ఉయ్యాలో, అనే పాటలతో చప్పట్లని తాళాలతో బతుకమ్మను ఆడి పాడారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి అలరించారు. ఈ కార్యక్రమంలో అందమైన బతుకమ్మను పేర్చిన వారికి యాజమాన్యం బహుమతులు ప్రధానం చేశారు. ప్రకృతి అంతా పచ్చదనంతో కూడుకున్న సమయంలో ఆ ప్రకృతిలో మనం మమేకం కావాలని ఈ బతుకమ్మ సంబరాలు ఉద్దేశమని విద్యార్థులకు తెలిసేలా సాంప్రదాయ వేషాధారణతో వేడుకను నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు బతుకమ్మలను వీడ్కోలు పలికిన విద్యార్థులు తాము తెచ్చుకున్న సద్దుల్ని ఒకరినొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సి. హెచ్ గోవిందరెడ్డి, ఎన్. వెంకట్ రెడ్డి, జి.రమేష్ బాబు ,కే .రామకృష్ణ, ఎన్.జై శంకర్ గౌడ్, మరియు ప్రిన్సిపాల్ మేనకాపాటిల్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.









# శక్తి స్వరూపిణీని కొలిస్తే అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు లభిస్తాయి

## ■ ఎమ్మెల్యే కెపి వివేక్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5: (నవభూమి ప్రతినిధి )** సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సూరారం ఓం జెండా, 60 గజాలు, మైత్రి నగర్ లలో ఏర్పాటు చేసిన అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఓం జెండా సూరారం సుందర్ నగర్ లో అడప గణేష్ (గన్నీ) ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్య మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కొలవడం ద్వారా సుఖసంతోషాలతో పాటు అష్టైశ్వర్యాలు లభిస్తాయన్నారు. మైత్రి నగర్. సూరారం మైత్రి నగర్లో గట్టు అశోక్ ఆధ్వర్యంలో మైత్రి నగర్ నందు నిర్వహించిన అమ్మవారి నవరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు హాజరై మాట్లాడుతూ కొలిచిన వారి కొంగు బంగారం దుర్గా అమ్మవారు అని అన్నారు. అమ్మవారి దయతో ప్రతి ఒక్కరూ చల్లంగా ఉండాలన్నారు. తెలుగు తల్లి నగర్ లో సూరారం తెలుగు తల్లి నగర్ (60 గజాలు) లో రాజ్యలక్ష్మి తారా సింగ్, కరాటే శ్రీను, బద్రీ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు, నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఐక్యతను సామాజికస్పృహను పెంపొందుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్లు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు వారాల వినోద్, పెద్ద వెంకటస్వామి, చిన్న వెంకటస్వామి, ఆయా కాలనీలవాసులు అధికారులు పాల్గొన్నారు.











## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 5: (నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి పలు వినతులు, ఆహ్వానపత్రిక అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానన్నారు.













# రాజేంద్రప్రసాద్ ఇంట్లో తీవ్ర విషాదం

- **గుండెపోటుతో కూతురు గాయత్రి మృతి**
- **పలువురు సినీ, రాజకీయ ప్రముఖుల పరామర్శ**













**కూకట్‌పల్లి, అక్టోబర్ 05, (నవభూమి ప్రతినిధి) :** టాలీవుడ్ నటుడు, నట కిరీటి రాజేంద్రప్రసాద్ ఇంట్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి ఆయన కూతురు గాయత్రి (38)కి హఠాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తుండగానే తుది శ్వాస విడిచారు. అయితే గాయత్రికి భర్త, ఓ కుమారుడు, కూతురు ఉన్నారు. పిన్న వయసులోనే కూతురు గుండె పోటుతో ప్రాణాలు కోల్పోవడాన్ని చూసిన రాజేంద్ర ప్రసాద్ దంపతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. గాయత్రి పార్థీవ దేహాన్ని రాజేంద్ర ప్రసాద్ నివాసం ఉంటున్న కేపీహెచ్బి కాలనీలోని ఫార్చ్యూన్ విల్లా 226లో సందర్శనకు ఉంచారు.

**పలువురు సినీ, రాజకీయ ప్రముఖుల పరామర్శ:**

పలువురు సినీ ప్రముఖులు ఒక్కొక్కరుగా రాజేంద్రప్రసాద్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. రాజేంద్రప్రసాద్ కుటుంబాన్ని సీని నటుడు చిరంజీవి ఆయన భార్య సురేఖ తో కలసి వచ్చి పరామర్శించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ తనకు ఎంతగానో దగ్గర వ్యక్తి అయిన రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి మరణం వార్త తనని ఎంతో కలచి వేసిందన్నారు. అందరికీ వినోదం పంచే రాజేంద్రప్రసాద్ ఇంట్లో ఇలా జరగడం చాలా బాధాకరం అని అన్నారు. చిన్న వయసులోనే తన కూతురు తన కళ్ల ఎదుటే మరణించడం అందరిని కల్చివేసిందని ఆ భగవంతుడు వారి కుటుంబానికి ఈ విషాదం నుంచి త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు చిరంజీవి తెలిపారు. అదే విధంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కూకట్ పల్లిలోని రాజేంద్ర ప్రసాద్ నివాసంలో పరామర్శించారు. చంద్రబాబు హయాంలో తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు ఎంతో క్రియాశీలకంగా వీరి కుటుంబం ఉండేదని ఆయన అన్నారు. చిన్న వయసులో గాయత్రి చనిపోవడం ఎంతో బాధాకర విషయమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. హీరో రాజేంద్ర ప్రసాద్ కూతురు మృతదేహానికి హీరో వెంకటేష్ నివాళులు అర్పించి రాజేంద్ర ప్రసాద్ కుటుంబాన్ని ఓదార్చారు. పరామర్శించిన వారిలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఏసి చైర్మన్ పిఏసీ అరికేపూడి గాంధీ, డైరక్టర్ ఎస్వి.కృష్ణారెడ్డి, నిర్మాత అచ్చిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు, దైవజ్ఞ శర్మ,రచ్చ రవి, ప్రముఖ దర్శకుడు నాగ అశ్విన్, హీరో సాయికుమార్, డైరక్టర్ అనిల్ రావిపూడి, నిర్మాత భవ్యాస్ ఆనంద ప్రసాద్,హీరో శివాజీ రాజా, ఏడిద రాజా, కమెడియన్ రఘు బాబు తదితరులు ఉన్నారు.

# సకల సంస్కృతుల వేడుక బతుకమ్మ!







**హైదరాబాద్, అక్టోబర్ 5, నవభూమి ప్రతినిధి–** ఈరోజు రవీంద్రభారతిలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు రవీంద్రభారతి ప్రాంగణం లో బతుకమ్మ తీర్చడం, పేర్చిన బతుకమ్మలను ఆనందంగా ఆడబిడ్డలందరూ కలిసిసంబరంగా జరుపుకోవడం గత మూడు రోజుల నుండి నగరంలో ప్రధానాకర్షణగా మారిపోయింది. రవీంద్రభారతి ప్రాంగణం అంతా రంగు రంగుల విద్యుత్ దీప కాంతులతో వెలుగుతూ బతుకమ్మ వేడుకలు ఉత్సవ వాతావరణాన్ని సృష్టించడమే కాక తగిన సదుపాయాలు అన్నీ భాషా సాంస్కృతిక శాఖ ఏర్పాటు చేయడం వల్ల హైదరాబాద్ నగరంలో వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు ఎంతో సంతోషంగా ఇక్కడికి విచ్చేసి బతుకమ్మ లో పాల్గొంటున్నారు. ఈరోజు బతుకమ్మ వేడుకలలో అన్ని వర్గాల మహిళలతో పాటు కొందరు బెంగాలీ మహిళలు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రవీంద్ర భారతి కి విచ్చేసి వారి సంప్రదాయ రీతిలో "ధనుచీ" సంప్రదాయాన్ని బతుకమ్మ నీ రెండింటిని కలుపుతూ బతుకమ్మ ని నిర్వహించడం విశేషం. హైదరాబాద్ నగర జీవనంలో ఉండే సకల సంస్కృతుల ఏకత్వానికి, భారతదేశంలో కనిపించే భిన్నత్వంలోని సమైక్యతకు ఈనాటి బతుకమ్మ ఉత్సవం నిదర్శనంగా నిలిచింది. తెలంగాణకు జీవనాడి లాంటి బతుకమ్మ ఉత్సవంలో బెంగాలీ మహిళలు ఆనందంగా కలిసి ఉయ్యాల పాటలలో, తమ సంప్రదాయ నాట్యమైన ధనుచి ని మేళవించి నర్తించిన తీరు అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. అలాగే సామాన్య మహిళలతో పాటు మాధురి గిరిజన కళాకారులు, బిందెల బంజారా ఆదివాసీ కళాకారులు కూడా పాల్గొనడం చూపరులను ఎంతో ఆకట్టుకుంది. దీనికి కొనసాగింపుగా ఒక వాయిస్ యాక్టర్ యమధర్మరాజు గెటప్ లో రవీంద్రభారతి ప్రాంగణంలో 5 అడుగుల ఎత్తులో పెట్టిన బతుకమ్మ దగ్గరకు విచ్చేసి బతుకు విలువని తెలిపే లాగా సందేశం ఇవ్వడం, సమవర్తి గా, భూలోక వాసులని యమపురికి తీసుకెళ్లే యమధర్మరాజు చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్యలు చేసుకోవద్దని, యువతీ యువకులు జీవితం విలువ ను తెలుసుకోవాలని, బతుకులో ఆనందాన్ని వెతుక్కోవాలని, బతుకమ్మ చెబుతున్న సందేశాన్ని అందరూ ఆచరించాలని ఏకపాత్రాభినయం లో చెప్పడం ఎంతగానో ఆలోచింపజేసింది. రవీంద్రభారతిలో ప్రతి రోజూ జరుగుతున్న బతుకమ్మ వేడుకలు రోజుకొక ఆకర్షణతో ప్రజలందరినీ ఆకట్టుకోవడం ఈరోజు సరికొత్తగా సంస్కృతి కళలు విభిన్న ప్రాంతాల ప్రజల మధ్య ఉండే సంఘీభావం తెలియజెప్పే లాగా ఉత్సవాలు జరగడం సంతోషమని, బతుకమ్మ లో తీరొక్క పువ్వు కలిసి బతుకమ్మ పేర్చినట్టు హైదరాబాద్ నగరం వివిధ జాతుల సమన్వయ ప్రదేశంగా గ్లోబల్ సిటీగా కాస్మోపాలిటన్ కల్చర్ తో విలసిల్లుతున్నది అనడానికి ఇది నిదర్శనమని సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ ఈ సందర్భంగా తెలిపారు.